




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 301 | బుధవారం 11 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 301 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 WEDNESDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00


## ఏపీలో డీజీపీ రేసు మొదలు-ఛాన్స్ ఎవరి కంటే ?

అమరావతి: ఏపీలో త్వరలో కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమలరావు పదవీకాలం ఈ నెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో కొత్త డీజీపీ ఎంపికపై కసరత్తు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. అయితే జాబితాలో ఎవరున్నారనే దానిపై మాత్రం సస్పెన్స్ కొనసాగుతోంది. కీలకమైన డీజీపీ పదవి కోసం ప్రభుత్వం పలువురు సీనియర్ అధికారుల పేర్లను మాత్రం పరిశీలిస్తోంది. ఏపీలో ఈ కొత్త ఏడాదిలో కొత్త డీజీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న ద్వారకా తిరుమల రావుకు ఎన్నికల తర్వాత అవకాశం ఇచ్చిన కూటమి సర్కార్.. పొడిగింపు ఇచ్చే అవకాశాలు లేవని తెలుస్తోంది. దీంతో ఆయన స్థానంలో మరో కొత్త డీజీపీ రావడం ఖాయంగా కనిపిస్తోంది. గతంలో సీఎస్ లకు పదవీకాలం పొడిగింపులు ఇచ్చిన ప్రభుత్వాలు.. డీజీపీల పదవీకాలాన్ని మాత్రం ఎప్పుడూ పొడిగించలేదు. దీంతో కొత్త డీజీపీ రాక తప్పేలా లేదు.ఎన్నికల తర్వాత కూటమి ప్రబుత్వం నియమించిన ద్వారకా తిరుమల రావు విషయంలో సీఎం చంద్రబాబు విశ్వాసం ఉంటే మాత్రం ఆయనకు పొడిగింపు కోరే అవకాశం కూడా లేకపోలేదు. ఎందుకంటే కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పరపతి నేపథ్యంలో సీఎం చంద్రబాబు కోరితే డీవోపీటీ ద్వారకాతిరుమలరావుకు పొడిగింపు అవకాశం ఇస్తుంది. అయితే




ప్రస్తుతానికి మాత్రం ద్వారకా తిరుమలరావు రిటైర్మెంట్ తేదీ ఖరారైంది. దీన్ని బట్టి చూస్తే పొడిగింపు కష్టమే అంటున్నారు.గత ఎన్నికల సమయంలో డీజీపీగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని ఈసీ తప్పించింది. ఆయన స్థానంలో హరీష్ కుమార్ గుప్తాకు అవకాశం ఇచ్చారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఆయన్ను తప్పించి ద్వారకా తిరుమల రావుకు ఛాన్స్ ఇచ్చింది. ఒకవేళ ద్వారకా తిరుమల రావును పొడిగించకపోతే మాత్రం హరీష్ కుమార్ గుప్తాకు అవకాశం దక్కనుంది. ఎలాగో ఈసారీ సీని యార్టీని చూసే హరీష్ కుమార్ గుప్తాను అప్పట్లో డీజీపీ గా నియమించింది. దీంతో చంద్రబాబు కూడా సీని యార్టీ ప్రకారం వెళ్లాలనుకుంటే గుప్తాకు మరో ఛాన్స్ దక్కనుంది.


## బీజేపీ తాజా నిర్ణయం వెనుక - మారుతున్న సమీకరణాలు

అమరావతి: ఏపీలో పట్టు పెంచుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. పక్కా వ్యూహంతో వ్యవహరిస్తోంది. తాజాగా రాజ్యసభ సభ్యుల ఎంపికలోనూ బీసీ సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చింది. అటు టీడీపీ - జనసేనతో పొత్తుతో ఆ రెండు పార్టీల కు ప్రధానంగా మద్దతుగా రెండు వర్గాలు ఉన్నాయి. ఈ రెండు పార్టీలతో బీజేపీ జత కట్టింది. బీజేపీ ఏపీ చీఫ్ ఎంపిక ప కసరత్తు జరుగుతోంది. ఇప్పుడు రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక వేళ కొత్త లెక్కలు మొదలయ్యాయి. ముగ్గు రు అభ్యర్థులు ఈ రోజు నామినేషన్లు దాఖ లు చేసారు.ఏపీ నుంచి ముగ్గురు రాజ్యసభ సభ్యత్వానికి నామినేషన్ల ప్రకియ పూర్తి అయింది. బీజేపీ రాజ్యసభ అభ్యర్థి కృష్ణయ్య బీజేపీ పిలిచి తనకు రాజ్యసభ ఇచ్చిందని తెలిపారు. బీసీల కోసమే పోరాటం చేశానని.. చేస్తానని వెల్లడించారు. చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తానని చెప్పా రు. సీఎం చంద్రబాబు,



మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలి పారు. 50 ఏళ్లు బీసీల కోసం పోరాటం చేశా నని చెప్పారు. బీజేపీ తనకు కొత్త కాదన్నారు.తాను కండువా కప్పుకున్న మొదటి పార్టీ బీజేపీ అని గుర్తు చేసారు. వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా రాజీనామా చేసిన బీదా మస్తాన రావు తిరిగి టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. అనివార్య కారణాల వల్ల రెండున్నరేళ్లు తెలుగుదేశానికి దూరమ య్యానని అన్నారు. సొంతి ల్లు లాంటి తెలుగుదేశ ంలో కొం తకాలం లేకపోవడం ఎంతో బాధిం చింద ని చెప్పా రు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ం నుంచి బీసీలకు కీలక పదవులు ఆపార్టీలో దక్కుతున్నాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభి వృద్ధికి తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఇక, మరో అభ్యర్థి సానా సతీశ్ చిన్న వయస్సులోనే నాకు కీలక పదవి ఇచ్చి ప్రోత్సహి ంచి నందుకు సీఎం చంద్రబాబు, లోకేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని బాధ్యతతో నిర్వర్తిస్తానని సానా సతీష్ చెప్పారు. సానా సతీశ్ పైన చివరి నిమిషంలో చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ నుంచి సంఖ్యా బలం లేకపోవటంతో ఈ ముగ్గురూ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వటం లాంఛనంగా మారింది.


## పవన్ కల్యాణ్ ఆఫీసుకు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అరెస్ట్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను చంపేస్తానంటూ ఆయన కార్యాలయానికి ఓ వ్యక్తి బెదిరింపు కాల్స్ చేయడం తెలిసిందే. ఈ కాల్స్ చేసిన వ్యక్తిని తిరువూరుకు చెందిన నూక మల్లికార్జు నరా వుగా గుర్తించారు. ఉప ముఖ్యమంత్రికి బెదిరింపు కాల్స్ రావడం తో వెంటనే స్పందించిన హోంమంత్రి అనిత పోలీసులను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో, పవన్ కు బెదిరింపు కాల్స్ చేసిన మల్లికార్జునరావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ వ్యక్తి బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ స్టేడియం సమీపం నుంచి పవన్ పేషీకి కాల్ చేసినట్టు గుర్తించారు. అభ్యంతరకర భాషతో కూ డిన సందేశం కూడా పంపాడు. తాజాగా అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఎందుకు ఇలా కాల్ చేయా ల్సి వచ్చింది? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, నూక మల్లికార్జునరావు మానసిక స్థితి సరిగా లేదని తెలుస్తోంది. అతడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్టు భావిస్తున్నారు.

## ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాల్సిందే

### వైసీపీ సమీక్షా సమావేశంలో నేతల డిమాండ్




కాకినాడ, : సార్వత్రిక ఎన్నికల తర్వాత ఘోరంగా ఓటమి పాలైన వైసీపీ మొట్ట మొదటిసారిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వేదికగా మంగళ వారం కాకినాడ సూర్య కళామందిరరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఈ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పెట్టుకోవాలని లేకుంటే తమ నాయకుడు జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 13వ రైతులకు ఇచ్చిన హామీగా వారి ఖాతాలోకి 20వేల రూపాయలు జమ చేస్తానని చెప్పి అమలు చేయకపోవడంపై కాకినాడలోని జిల్లా పరిషత్ కూడా నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్కి వినతిపత్రం అందిస్తామ న్నారు. ఈ ధర్నాకి జిల్లా వ్యాప్తంగా వైసీపీ నాయకులు, రైతులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం కరెంట్ బిల్లు పెంచమని అవసరమైతే తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి ఆరు నెలలు పూర్తికాకముందే ప్రజలపై కరెంటు బిల్లు రూపంలో దోచుకోవడం మొదలుపెట్టారన్నారు. ఈ కరెంట్ బిల్లులు తగ్గించకపోతే ఈ నెల 27న దీనిపై పోరాటం చేస్తామని దీనితోపాటు వచ్చేనెల మూడో తేదీన ఫీజు రియంబర్స్మెంట్టై కూడా ప్రజల మద్దతుతో ప్రతి జిల్లా కలెక్టరేట్ల వద్ద తమ పార్టీ కార్యకర్తలతో ఆందోళనలు చేపడతామని బొత్స అనడంతో స్టేజి ముందున్న వైసీపీ కార్యకర్తలు అసహనాన్ని లోటై అధికారంలో ఉన్నప్పుడు అసలు గుర్తుకు రాలేదా అని బొత్సను నిలదీశారు. అయితే వారందరినీ కన్నబాబు సముదాయించి సభను ముందుకు తీసుకెళ్లారు. ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మ ఇజ్రాయిల్, పి అనంత ఉదయ భాస్కర్, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణు గోపాల్, ముద్రగడ్డ పద్మనాభం రెడ్డి, వంగ గీత, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు, గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరి, జ్యోతుల చంటిబాబు, గూడూరి శ్రీనివాస్, చింతా అనురాధ, యనమల కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు దివంగత సీఎం వైఎస్ విగ్రహం పూలమాలు వేసి నివాళులర్పించారు.

## రాజ్యసభ స్థానాలకు నామినేషన్ వేసిన కూటమి అభ్యర్థులు



అమరావతి: ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు సీఎం చంద్రబాబు నిన్న కూటమి తరఫున అభ్యర్థులను ప్రకటించడం తెలిసిందే. టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య కూటమి తరపున బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలో, కూటమి అభ్యర్థులు నేడు నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఏపీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర సమస్యలను పెద్దల సభలో లేవనెత్తుతామని తెలిపారు. కాగా, కూటమి అభ్యర్థులకు మద్దతుగా మూడు పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భారీగా తరలి వచ్చారు. ఖాళీగా ఉన్న ఈ మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది.

## రేషన్ కార్డులతో ఆర్థిక భారం-సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ :దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ కార్డుల జారీపై దాఖలైన ఓ పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇవాళ కీలక వ్యాఖ్యలు చేసింది. పేద ప్రజలకు వివిధ రాష్ట్రాలు ఉచితంగా కార్డలు జారీ చేస్తుంటే కేంద్రం రేషన్ ఇవ్వడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం తీరుపై స్పందించిన సుప్రీంకోర్టు.. కీలక సూచన చేసింది. ఇకపై దానిపై దృష్టిపెట్టాలని సూచించింది. దీంతో కేంద్రం, రాష్ట్రాలూ ఇరుకునపడ్డాయి.పేద ప్రజలకు ఉచిత రేషన్ ఇచ్చే బదులు ఉపాధి కల్పనపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ఇవాళ కేంద్రానికి సూచించింది. ప్రజలకు ఉచిత రేషన్ అందించడం కొనసాగించడం వల్ల ప్రభుత్వాపై ఆర్థిక భారం పడుతుందని సుప్రీంకోర్టు గుర్తుచేసింది.భారీ స్థాయిలో ఉచిత రేషన్ అందిస్తూ పోతే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెట్టడానికి రేషన్ కార్డుల జారీని కొనసాగిస్తాయని, ఎందుకంటే ధాన్యాలను అందించే బాధ్యత కేంద్రంపై ఉందని వారికి తెలుసని వ్యాఖ్యానించింది.%ఆహార భద్రత చట్టం కింద కేంద్రం అందిస్తున్న ఉచిత రేషన్ పై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఉచిత రేషన్ అందించమని రాష్ట్రాలను అడిగితే, వారిలో చాలా మంది ఆర్థిక సంక్షోభాన్ని ఉటంకిస్తూ తాము చేయలేమని చెబుతారని తెలిపింది. అందువల్ల



మరింత ఉపాధిని సృష్టించడంపై దృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు సూచించింది. కేంద్రం రేషన్ ఇస్తుంటే దాని కోసం కేవలం రాష్ట్రాలు మాత్రమే కార్డుల జారీకి ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందా అని కోర్టు ప్రశ్నించింది.2013లో తెచ్చిన జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ప్రస్తుత 80కోట్ల మంది పేదలకు గోధుమలు, బియ్యంతో సహా ఉచిత రేషన్‌ను కేంద్రం పంపిణీ చేస్తోందని, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయినా కోటి మందిని ఈ పథకం నుంచి మినహాయించారని పిటిషనర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తెచ్చారు. వలస కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను కోర్టు సమీక్షించింది. తదుపరి విచారణను వచ్చే జనవరి 8కి వాయిదా వేసింది.

## ఏపీలో కూటమి సర్కార్ క్రిస్మస్ కానుక..! మంత్రి కీలక ప్రకటన..

అమరావతి: ఏపీలో ఆరునెలల పాలన పూర్తి చేసుకుంటున్న కూటమి సర్కార్ క్రిస్మస్ కానుక ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గతంలో టీడీపీ ప్రబుత్వం అధికారంలో ఉండగా వివిధ మతాలకు వారి మతాలకు అనుగుణంగా పండుగ వస్తువులను కానుకగా అందించేవారు ఇప్పుడు మరోసారి రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలో ఎన్డీయే సర్కార్ అధికారంలోకి రావడంతో క్రిస్మస్ కానుక అందించనున్నట్లు మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ప్రకటించారు.రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్దరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రకటించారు



## ఏపీ హైకోర్టులో సజ్జలకు ఊరట... గతంలో ఇచ్చిన ఆదేశాలు పొడిగింపు

అమరావతి: టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అగ్రనేత సజ్జల రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. సజ్జల రామకృష్ణారెడ్డిపై మరో రెండు వారాల పాటు తొందర పాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఈ కేసులో సజ్జల ముందస్తు బెయిల్ కోరుతూ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమను వేధిస్తున్నారని సజ్జల ఆరోపించారు. ముఖ్యంగా, తనపై 41ఏ నోటీసులకు అవకాశం లేని సెక్షన్లతో కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని వివరి ంచారు. అందుకే తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల కోర్టును



కోరారు. ఈ పిటిషన్ పై ఉన్నత న్యాయస్థానం నేడు విచారణ చేప ట్టింది. ఇరువైపులా వా దనలు విన్న హైకోర్టు... గతంలో ఇచ్చిన ఆదేశాలను మరో రెండు వారాలు పొడిగించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## వేటాడే ధర్మం

తమ విద్వేష ఎజెండా అమలుకు, ఉన్మాద చర్యలకు అడ్డొచ్చిన వారిని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ పరివారం ఏ విధంగా కక్షకట్టి వేటాడి వెంబడించి చిత్రవధలకు గురి చేస్తాయో గుజరాత్ మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ ఉదంతం తిరుగులేని ఉదాహరణ. ఆలిండియా సర్వీస్ పోలీస్ అధికారికే ఇంతటి ఘోర అనుభవం ఎదురైందంటే, ఇక సాధారణ వ్యక్తుల పరిస్థితేంటో తలచుకుంటే భయం కలుగుతుంది. దాదాపు 27 సంవత్సరాల నాడు పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిని నేరం ఒప్పుకోవాలని ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం నిర్దోషిగా ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేకపోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకుపైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్ పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసిక వ్యధ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని కాదు. భట్ పూర్తిగా బయట పడ్డారనుకోడానికి వీల్లేదు.

ఎంతటి వారినైనా బిజెపి ఏ రకంగా అక్రమ కేసుల్లో ఇరికిస్తుందో భట్ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే అర్థమవుతుంది. 1994లో ఆర్‌డిఎక్స్, ఇతర భయంకర అక్రమ ఆయుధాల ల్యాండింగ్‌పై పోలీసులు 22 మందిపై టాడా కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సబర్మతి జైలులో ఉన్న నరన్ జాదవ్, ఇతర నిందితులను 1997లో పి.టి. వారెంట్‌పై పోర్‌బందర్‌కు విచారణకై తరలించారు. అక్కడ పోలీస్ కస్టడీలో నేరం ఒప్పుకోవాలంటూ ఎస్‌పిగా ఉన్న భట్, కానిస్టేబుల్ వాజుభాయి చౌ తమను టార్చర్ చేశారని నిందితుడు నరన్ జాదవ్ మేజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశాడు. కొన్నేళ్ల విచారణ అనంతరం 2013లో భట్, చౌలపై ఎఫ్‌ఐఆర్ నమోదుకు మేజిస్ట్రేట్ ఆదేశించారు. తీర్పు వచ్చే లోపు కానిస్టేబుల్ చౌ చనిపోయాడు. ఉగ్రవాద నిరోధక చట్టం టాడా కేసులోని నిందితుడి ఫిర్యాదుపై ఇన్నేళ్లు ఒక ఐపిఎస్ అధికారిపై కేసు నడవడం స్థానిక బిజెపి ప్రభుత్వ ప్రోద్బలం లేకుండా అసంభవం. 61 సంవత్సరాల మాజీ ఐపిఎస్ మరో రెండు కేసుల్లో శిక్ష పడి రాజ్‌కోట్ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవి కూడా బిజెపి వెనుకుండి బనాయించిన కేసులే కావడం గమనార్హం. సంజీవ్ భట్‌పై బిజెపికి ఎందుకంత కక్షనో అర్థం కావాలంటే కాస్త వెనక్కి వెళ్లాలి. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం 1990లో ఎల్‌కె అద్వానీ చేపట్టిన దేశ వ్యాప్త రథయాత్రను నిలిపేశాక గుజరాత్‌లో పెద్ద ఎత్తున మత అల్లర్లు రేగాయి. జామ్‌జోథ్‌పూర్ పట్టణంలో బంద్‌లో ఘర్షణలు సృష్టిస్తున్న 150 మందిని పోలీస్ అధికారిగా ఉన్న భట్ అదుపులోకి తీసుకున్నారు. వారిని విడిచిపెట్టాక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. దాన్ని లాకప్ మరణంగా చిత్రీకరించడంతో ఆ కేసులో భట్ జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక లాయర్‌ను డ్రగ్స్ కేసులో 1996లో ఇరికించిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2002లో గుజరాత్ మత అల్లర్ల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు సృష్టించారన్న కేసులో సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్, నాటి డిజిపి శ్రీకుమార్‌తో పాటు భట్ కూడా నిందితుడు. అన్నింటికీ మించి 2002లో గోద్రా అనంతర మారణకాండకు అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ప్రమేయం ఉందని భట్ అఫిడవిట్ ఇవ్వగా సిట్ తోసిపుచ్చింది. ఈ కార్పణ్యంతోనే భట్‌ను ఏవో సాకులు చెప్పి సర్వీస్ నుంచి 2015లో గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేయగా, కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఏకంగా సర్వీస్ నుంచి తొలగించింది. న్యాయం కోసం భట్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బిజెపి, మోడీ కక్ష కడితే ఇలా ఉంటుందని భట్ జీవితం ద్వారా తెలుస్తుంది. పైశాచికంగా సామూహిక అత్యాచారానికి గురై, కుటుంబాన్ని కోల్పోయిన బిల్కిస్‌బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు చట్టం, రాజ్యాంగం, కోర్టులను కాలరాసి క్షమాభిక్ష పెట్టగలరు. భీమాకోరేగావ్ వంటి కేసుల్లో అక్రమంగా ఇరికించి ఏళ్లకు ఏళ్లు బెయిల్ రాకుండా అడ్డుకోనూగలరు. తమ దారికి రాని భట్ వంటి సిన్సియర్ అధికారులను వెంటాడి వేధిస్తారు. ఇదీ బిజెపి, మోడీ, సంఘ్ పరివారం ధర్మం, నీతి!

# ప్రజల భూమికి శాశ్వత హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది





రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 10: భూమి ఒక తల్లి లాంటిది, జీవితాంతం మనకు అన్నం పెట్టే ఆ భూమికి ఏ సమస్యలు ఉండరాదని రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ అన్నారు. పర్చూరు మండలం తన్నీరువారిపాలెంలో మంగళవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ గ్రామానికి సంబంధించిన రెవెన్యూ దస్త్రాలు, అడంగల్లు, ఆర్ ఎస్ ఆర్ లను ఆయన పరిశీలించారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు ప్రజల నిర్దేశించి పంపిన సందేశాన్ని స్థానిక రెవెన్యూ అధికారులు చదివి వినిపించారు. గ్రామకంఠం భూమి వివరాలపై ఆరా తీశారు. రెవిన్యూ అధికారులు, గ్రామ ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడారు. ఈ ప్రాంతంలో భూ సమస్యలు ఉన్నాయా అంటూ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు మారుమూల ప్రాంతంగా ఉన్న ఈ గ్రామంలో అధికారులు పర్యటించినప్పుడే





సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయని అధికారులకు సూచించారు. అడంగులు కావాలని అర్జీలు పెట్టుకున్న తన్నీరు అమ్మయ్య, అడ్డగడ్డ జాన్ బాబు, టి రంగారావు అడ్డగడ్డ శ్రీనివాసరావులకు వన్ బి అడంగులను తక్షణమే సిసోడియ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. అనంతరం ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ప్రజల భూమికి శాశ్వత హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియ చెప్పారు. తప్పులు తడకలుగా ఉన్న రెవిన్యూ దస్త్రాలను సదస్సుల ద్వారా సరిచేస్తామన్నారు. అధికారులు క్షేత్ర పరిశీలనలు లేకపోవడంతో భూ ఆక్రమణలు, సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. ఈ సమస్యలన్ని ంటిని పరిష్కరిస్తామన్నారు. అన్ని జిల్లాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని, ప్రజలు ముందుకు వచ్చి భూ సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూన్ నుంచి ఇప్పటివరకు రెవిన్యూ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా 80 వేల అర్జీలు నమోదయాయన్నారు. రెవిన్యూ, భూ సమస్యలపై అర్జీలు అత్యధికంగా వస్తున్నాయని గుర్తించిన ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామ సభల్లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాలి, ఉచితంగా సేవలు, ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్తే సమస్యలు పూర్తిగా తగ్గిపోతాయన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో లబ్ధిదారులే ఉన్నారా, ఆక్రమణలకు గురైందా అనే విషయాలను గుర్తిస్తున్నామన్నారు. రీ సర్వేలో సమస్యలు వచ్చాయన్నారు. నిషేధిత భూముల జాబితాలోనివి, తొలగించిన వివరాలు తారుమారయ్యాయని, దీంతో సమస్యలు అధికమయ్యా యన్నారు. వాటన్నిటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళు ,న్నామన్నారు. పూర్వకాలంలో చేసిన సర్వేలు, 2017 సంవత్సరంలోనూ నిర్వహించిన రెవెన్యూ సదస్సులతో ప్రజల భూములకు హక్కులు కల్పించినట్లు వివరించారు. ప్రస్తుతం పరిపాలన వ్యవస్థ బాగుందని, దీంతో సమస్యలన్నీ తీరిపోతాయని చెప్పారు. మారుమూల ప్రాంతమైన తన్నీరువారిపాలెం గ్రామంలోని సదస్సులో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ గ్రామంలో త్వరలోనే రీ సర్వే చేస్తామన్నారు. భూములకు సంబంధించిన కొత్త పాస్ పుస్తకాలు అవసరమైన వారికి అందచేస్తామన్నారు. రెవెన్యూ, భూ సమస్యల రహిత గ్రామంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూ వివాదాలు లేని గ్రామాలుగా రెవెన్యూ గ్రామాలను తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు. ఈనెల 6 నుంచి ప్రారంభమైన రెవిన్యూ సదస్సులు జనవరి 8వ తేదీ వరకు జిల్లాలోని 277 రెవెన్యూ గ్రామాలు, 456 పంచాయితీలలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 37 ప్రాంతాలలో సదస్సులు జరగ్గా 457 అర్జీలు నమోదయాయన్నారు. అందులో 390 రెవెన్యూకు సంబంధించిన అర్జీలు కాగా, మిగిలిన 67 అర్జీలు ఇతర శాఖలకు సంబంధించినవని వివరించారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సదస్సులకు హాజరై సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక బద్ధంగా సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. జవాబుదారితనంతో యంత్రాంగం పనిచేస్తుం దన్నారు. ప్రతి సదస్సులో గ్రామానికి సంబంధించిన మ్యాప్ లు, రెవిన్యూ రికార్డులన్నీ అందుబాటులో ఉంచుతు న్నామన్నారు. గడువులోగా సమస్యలన్నీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూ కబ్జాలు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లు ప్రభుత్వం గుర్తించిందన్నారు. నిషేధిత భూముల జాబితాలోకి అవసరం లేని భూములను సైతం ఎక్కించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అసైన్డ్ భూముల అన్యాక్రాంతం, వారసత్వ భూముల తగాదాలు, రీ సర్వేలో భూమికి హెచ్చు, తగ్గులు, ఆన్ లైన్ నమోదులో భూమి యజమానికి సంబంధం లేకుండా ఇతరుల పేర్లు ఉండడం వంటి సమస్యలు ప్రజలను ఎంతో ఇబ్బందులు పెట్టాయన్నారు. వీటన్నిటికీ ఇప్పుడు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడగానే భూ సమస్యలన్నీ పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని ప్రకటించిందన్నారు. తక్షణమే అమలు చేయడంతో కొన్నేళ్లుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులన్నీ శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. భూ కబ్జాలను అరికట్టడానికి రూపొందించిన చట్టం అమలులో ఉందన్నారు. రైతుల శ్రేయస్సు కొరకు రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా తెలిపారు. ఇనగల్లు రెవిన్యూ గ్రామ పరిధిలోని తన్నీరువారిపాలెంలో సదస్సు నిర్వహించడం సంతోషదా యకమన్నారు. ఇక్కడ 167 కుటుంబాలు ఉన్నాయని, 76 సర్వే నెంబర్లలో 685 మంది భూ యజమానులు ఉన్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, కె ఆర్ ఆర్ సి ఎస్.డి.సి. ఎస్ లవన్న, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, తహసిల్దార్ బ్రహ్మయ్య సర్పంచ్ ఏ వెంకట్రావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కప్పాల్లిలో సిసి రోడ్లను పరిశీలించిన భాను ప్రసాద్

రామసముద్రం. డిసెంబర్ 9 రాయల్ జర్నలిజం. కప్పాల్లి పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో భాను ప్రసాద్ సర్పంచ్ తిప్పరాజు సీసీ రోడ్లను పరిశీలించారు. సిసి రోడ్లు వేసేటప్పుడు నాణ్యతలో ఎటువంటి రాజీ పడదని పేర్కొన్నారు.అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బంది హాజరుగూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన "కామాక్షి కేర్"



రాయల్ జర్నలిజం (చీరాల) డిసెంబర్ 10: చీరాల శ్రీ కామాక్షి కేర్ నందు మంగళవారం ఎముకలు మరియు కంటి సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య మాట్లాడుతూ...మోకాలనొప్పులను మొదటి దశలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే ఆపరేషన్ అవసరం లేదన్నారు. మోకాళ్ళ నెప్పులకు మరియు కీళ్ళ నొప్పులకు అతాధునికమైనటువంటి పీఆర్పీ వైద్య సదుపాయం చీరాలలో అందుబాటులో ఉందన్నారు. అనంతరం డాక్టర్ దేవ రాజు మాట్లాడుతూ..ఈ వైద్య శిబిరంలో 106 మంది వైద్య సేవలు వినియోగించుకు నారన్నారు.షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా ఆహార నియమాలు పాటిస్తూ,వ్యాయామం చేస్తూ ఉండాలన్నారు.సంవత్సరానికి ఒక సారి గుండె,కళ్ళు,కిడ్నీ పరీక్షలు చేయించుకుంటూ క్రమం తప్పకుం డా మందులు వాడలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ,తాడివలస కుమార్,డాక్టర్ జి.నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సుకు 36 అర్జీలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు మంగళవారం వల్లూరు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ బి వెంకట స్వామి అధ్యక్షత వహించగా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ అధికారులు, సబ్ రిజిస్టర్ అధికారి హాజరు కాగా ఈ కార్యక్రమానికి 36 అర్జీలు నమోదు అయినట్లు తహసిల్దార్ తెలిపారు. అడంగల్ పట్టాదారు పాస్ పుస్తకం కొరకు 16, సర్వే కొరకై 17, ఇతర వాటిపై మూడు అర్జీలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ బి వెంకట స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ సంబంధిత అంశాలపై అందజేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# మానవ హక్కులే మనకు రక్ష

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 10: మానవులకు భద్రత, స్వేచ్ఛ, గౌరవం కల్పించేవే మానవ హక్కులు. మానవత్వానికి ఇవి ప్రతిరూపాలు. కుల,మత, లింగ, వర్గ,వర్ణ, వైకల్య వివక్షలకు గురి కాకుండా మానవులందరికీ ఇవి రక్షణ కల్పిస్తాయి. నిష్పక్షపాతమైన విచారణను పొందే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. దోపిడీ, నిర్బంధాలు నుండి ఇవి రక్షణ కల్పిస్తాయి. ఇవి విశ్వజనీనమైనవి, మానవహక్కులే మనకు భవిష్యత్తు, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత




మనందరి పైన ఉంది. మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే మనం మానవ హక్కుల కమీషన్లను ఆశ్రయించవచ్చు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో స్థానిక ఆహార,శాస్త్ర సాంకేతిక కళాశాలలో కరపత్రాలను విడుదల చేసి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బెగ్, ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, అధ్యాపకులు డాక్టర్ సోమశేఖర రావు, డాక్టర్ గౌతమి,డాక్టర్ వినోద, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ద్వారా నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలి... కామాక్షి ఎం డి దేవరాజు



రాయల్ జర్నలిజం (చీరాల) డిసెంబర్ 10: చీరాల ఒంగోలులో మంగళవారం నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడి వలస దేవరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ పి నాయి బ్రహణ కార్పోరేషన్ ద్వారా ప్రతి ఏడాది జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నాయి బ్రాహ్మణులు నడుపుతున్న సెలూన్ షాపులకు కార్పోరేట్ స్థాయి గుర్తింపు తెచ్చి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆధునీకరించే వచ్చే విధంగా నాయి బ్రాహ్మణ సంఘం చైర్మన్, డైరెక్టర్లు, టీటీడీ బోర్డు నెంబర్లు కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లుట సుధాకరరావు,సుబ్రమణ్యం,వైద్యం శాంతారావు,ఎస్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి మాజీ ఎమ్మెల్యే కీ.శే కొడాలి వీరయ్య ఆదర్శం

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 10 : అమృతలూరు, రేపటి కోసం. కలుషితమైన నేటి రాజకీయ తరానికి కీర్తిశేషులు, వేమూరు మాజీ ఎమ్మెల్యే, కొడాలి వీరయ్య స్ఫూర్తిదాయకమని, మాజీ ఎంపీపీ,మైనేని రత్న ప్రసాద్ పేర్కొన్నారు. అమృతలూరు మండల పరిధిలోని మోపర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కొడాలి వీరయ్య 24వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొడాలి వీరయ్య వర్ధంతి పురస్కరించుకొని, అమృతలూరు మండల పరిధిలోని మోపర్రు, ఇంటూరు పీహెచ్సీల లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు మైనేని రత్న ప్రసాద్ ఆర్థిక సహకారంతో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడాలి వీరయ్య సమకాలికుడు పల్లెంపాటి ప్రకాశరావు ను పూలమాలవేసి,దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలు సంపాదన కోసం కాదు,పేద ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేసిన వ్యక్తి కొడాలి వీరయ్య అని,గ్రామా భివృద్ధికి ఆయన సేవలు ఎనలేనివని,ఆయన పేదల డాక్టర్ అని ఆయన సేవలు కొనియా డారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ,హర్ష, గుణ సాయిరాం, ఎంపీటీసీ, కొడాలి సుబ్బా రావు, వాసిరెడ్డి ప్రిబాందవి, చుండూరు, వేమూరు, మాజీ ఎంపీపీలు, చవ్వాకుల రాఘవరావు, భీమవరపు శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్,క్రొత్తపల్లి సాయిబాబా,మా ధవరావు, కొడాలి రవీంద్రబాబు, నాగయ్య,గోగినేని ప్రసాదు, వేములపల్లి



శ్రీధర్, గోవతోటి సూర్య ప్రతాప్ ,ఏ.ఆర్.సి,హాస్టల్ నిర్వాహకులు,పల్లెకొండ రాజు,పిహెచ్సి సిబ్బంది, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి




రాయల్ జర్నలిజం (అమృతలూరు) డిసెం బర్ 10: మన భూమికి సంబంధించి మనకు హక్కు కలిగి ఉండాలంటే తప్పనిసరిగా డాక్యుమెంట్లు సక్రమంగా ఉండాలని,మండల తహసిల్దార్,కూచిపూడి నెహ్రూ బాబు పేర్కొన్నారు. అమృతలూరు మండల పరిది. లోని తురుమెళ్ల గ్రామంలోని గ్రామ సచివాలయంలో మంగ ళవారం రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా తహసిల్దార్, నెహ్రూ బాబు మాట్లాడుతూ మన భూమిపై మనకు హక్కుకు సంబం ధించి భూమిపై ఎటువంటి అభ్యం తరాలు లేకుండా అన్ని హక్కులు కలిగి ఉన్నప్పుడే మనకు, మన భూమికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్క రైతు భూములకు సంబంధించి ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా సరిదిద్దుకోవాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రైతు ఈ రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో భూముల రీ సర్వే కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వివరించారు.ప్రతి రైతు మీ మీ భూములకు సంబంధించి సర్వే రెవిన్యూ సిబ్బందితో సమేకమై చేయించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్ఐ సౌజన్య సీఎం సందేశాన్ని చదివి వినిపించారు.ఈ రెవెన్యూ సదస్సులో వి.ఎస్.డబ్ల్యూ. ఎస్ - 12,వెబ్ ల్యాండ్ సర్వీస్ కు - 5,సర్వే సర్వీసు కు - 4 వెరసి 21 దరఖాస్తు లు అందినట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి,హౌసింగ్ పీ.డీ,వై. వెంకటేశ్వరరావు, డిప్యూటీ,తహసిల్దార్,ఎం. శివయ్య,వెలుగు ఏపీఎం, ఎస్పి.రాంబాబు,మండల సర్వేయర్,అంజాద్ అలీ, వీఆర్వోలు,నవీన్ కుమార్, రోశయ్య,పంచాయతీ కార్యదర్శి,ఎం.జయశ్రీ, ఆయా శాఖల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా నిలుస్తాం..

## దగా చేస్తున్న కూటమి సర్కారు పై నిరసన గళం: కలెక్టర్ కార్యాలయాలకు డిసెంబర్ 13న ర్యాలీ

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 10: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలోని కోన భవన్ నందు ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతును కాపాడండి రైతుపై ప్రత్యేక దృష్టి పెట్టండి అని జిల్లా వ్యాప్తంగా రైతులందరిని కలుపుకుని జిల్లా కలెక్టరేట్ నందు కలెక్టర్ కు వినతిపత్రం అందించే కార్యక్రమా నికి సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించారు. కలిసిన దాని యొక్కనుటకు కొలతలు పెట్టి గిట్టుబాటు ధరకు కోత కోస్తున్నారని దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నాయకులు రైతులను కలుపుకుని కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వటం



జరుగుతుందని తెలిపారు. రైతులకు తక్షణమే పెట్టుబడి సాయం ఏడాదికి 20,000 ఇవ్వాలి. దళారీ వ్యవస్థను తొలగించి ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఉచిత పంటల బీమాను పునరుద్ధి ంచాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇచ్చిన హామీల నెరవేర్చమని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు లక్షల పైబడి ఎకరాలు వరి పంటలు వేసేవారని ఇప్పుడు ప్రభుత్వానికి భయపడి రెండు లక్షల ఎకరాల మాత్రమే వేశారని ధాన్యం కొనే నాధుడే కరువ య్యాడని, మిల్లర్స్ తో ప్రభుత్వం మమేకమై దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి



రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 10: సకాలంలో పనులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు కోరారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆస్తి పన్ను డిమాండ్ రూ.6.53 కోట్లు ఉండగా ఇప్పటివరకు రూ. 2.91కోట్లు చెల్లించారని ఇంకా రూ. 3.62 కోట్లు వసూలు కావాల్సి ఉందని ఆయన తెలిపారు. నీటి పన్ను రూ. 1.57 కోట్లకు గాను రూ .0.26కోట్లు వసూలు అయిందని ఇంకా రూ.1.31కోట్లు వసూలు కావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తాగునీటి పథకంలో ప్రక్షాళన చేపట్టామని అందుకుగాను పాడైన పరికరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయటం, నీరు అందని మెరక ప్రాంతాలకు బూస్టర్ పాయింట్లు ఏర్పాటు చేసి కొత్తగా పైపులైన్లు వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అలాగే లోతట్టు లో ఉన్న రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. 2025 మార్చి 31 లోపు అన్ని రకాల పనులు చెల్లించి అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన ప్రజలను కోరుతున్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా - పార్టీ బలోపేతానికి సహకరిస్తా.... డాక్టర్ ఈవూరు గణేష్



రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 10: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. మంగళవారం నిజాంపట్నం మండలం కళ్లే పాలెం పంచాయితీలో గల కోన పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వల్లు చిన్న వెంకటేశ్వరరావు కాళీ గాయంతో బాధపడుతున్నాడని తెలుసుకొని డాక్టర్ గణేష్ ఆ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. అలాగే కనగాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ముంపు గురై పంట నష్టపోయినపలువు రైతులను పరామర్శించారు. అద్దంకివారిపాలెం ఎంపీటీసీ లుక్కా బాపనయ్య చెరుకుపల్లి లో ఏర్పాటు చేసుకున్న నూతన వ్యాపారం ప్రారంభోత్సవంలో డాక్టర్ గణేష్ పాల్గొని ఆశీస్సులు అందించారు. అదేవిధంగా పలువురు కార్యకర్తలు అనారోగ్యం, ఆపదలో ఉన్నవారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వంకు భారీ స్పందన....

## టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను



రాయల్ జర్నలిజం (చీరాల) డిసెంబర్ 10: చీరాల స్థానిక శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య ఆదేశాలు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి.ఈ సందర్భంగా గజవల్లి మాట్లాడుతూ..తెలుగు దేశంపార్టీ అధికారం లో ఉండి గత ప్రభుత్వం లాగ కాకుండా సభ్యత్వం చేసుకున్నవారికి కుటుంబానికి అండగా ఉంటుదని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారన్నారు.గతంలో కంటే మన ప్రభుత్వంలో 5 లక్షల వరకు బీమా పథకం పెంచబడిందన్నారు.అనారోగ్యంతో బాధ పడుతున్నవారికి మధ్య తరగతి కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందన్నారు.ఇప్పటి వరకు చీరాల నియోజక వర్గంలో 28,000 పై చిలుకు నమోదు అయ్యాయి అని అన్నారు.ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం,జనసేనా,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల చట్టంతో మానవ అభివృద్ధి

## మానవ హక్కుల దినోత్సవంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ వెల్లడి




**ఏలూరు,** రాయల్ జర్నలిజంరాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ స్థానిక సత్రంపాడు లోని జూనియర్ క కళాశాల నందు మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి 1948 డిసెంబర్ 10 న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆమోదించబడిందని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మానవ హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10 న జరుపుకుంటున్నామని చెప్పారు. భారతదేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ 1993లో మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993 ప్రకారం స్థాపించబడిందన్నారు. దీని ప్రకారం జాతీయత హక్కు, ఏకపక్ష అరెస్టుకు వ్యతిరేకంగా హక్కు, ఏ రూపంలోనైనా బానిసత్వాన్ని నిషేధించడం, కదలిక మరియు నివాసం యొక్క స్వేచ్ఛ మరియు మరెన్నో హక్కులను ఈ చట్టం ద్వారా ప్రజలకు అందుబాటులో తెచ్చారని తెలియచేశారు. మానవ అభివృద్ధికి ఈ చట్టం ఒక మైలు రాయి వంటిదన్నారు. ఇది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ప్రధానమైనది, మానవ హక్కులు మరియు గౌరవం లేనప్పుడు స్థిరమైన అభివృద్ధి సాధ్యం కాదని, సుస్థిర అభివృద్ధి మరియు మానవ హక్కులు పరస్పరం ఆధారపడి ఉంటాయని, ఇది 'మానవ హక్కులు పురోగతిపై ఆధారపడి ఉంటుందని' ఈ నేపథ్యంలో అందరికీ సమాన హక్కు హామీ ఇవ్వడం ద్వారా భారతదేశ రోల్ మోడల్ గా ఉండేందుకు కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా జీవించడానికి, మాట్లాడడానికి అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే, ఈ హక్కులతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని సూచించారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు యువత పైన దుష్ప్రభావం చూపిస్తున్నాయన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని తెలిసో తెలియకో మాదక ద్రవ్యాలకు సంబంధించిన వస్తువులను చేరవేయడం కూడా శిక్షార్హ మైనదని కావున విద్యార్థులు చెడు స్నేహాలకు పోకుండా విద్య పైన దృష్టి వుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మూడో పట్టణ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ప్యానల్ లాయర్లు కూన కృష్ణారావు, పి. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ భుజంగరావు ఇంగ్లీషు లెక్చరర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# 14న జాతీయ లోక్ అదాలత్

## జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్



**విశాఖపట్టణం,** రాయల్ జర్నలిజంజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షి దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com, మండల న్యాయ సేవా సంఘాలు(భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# యువ ప్రతిభా కృష్ణా తరంగం



**విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ప్రారంభమైన కృష్ణా తరంగ్-2024**

**యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష**

**సుస్థిర ఉపాధి అవకాశాలకు వీలుకల్పించేలా నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**

**విజయవాడ,** రాయల్ జర్నలిజం): యువతీయువకుల ఆనందోత్సాహాల తరంగాల మధ్య కృష్ణా విశ్వవిద్యాలయ కృష్ణా తరంగ్ - 2024 అంతర కళాశాలల యువజనోత్సవం మంగళవారం విజయవాడ, కొత్తపేటలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల (కేబీఎన్)లో ప్రారంభమయ్యాయి. ఈ నెల 12 వరకు జరిగే అంతర కళాశాలల యువజనోత్సవ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడారు. యువతలోని ప్రతిభాపాటవాలను వెలికితీసి ప్రోత్సహించేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం ఓ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ ఉత్సవాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలోనే స్కిల్ సెన్సస్‌కు శ్రీకారంచుట్టడం జరిగిందని.. యువతలోని నైపుణ్యాలు ఏంటనేవి నమోదు చేసి.. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సుస్థిర ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు తగిన నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనాల నైపుణ్యాలను కూడా పెంపొందించేందుకు కృషిచేస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర ఏ 2047పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని.. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలపై నిలబెట్టాలన్న తపనతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల గతంలో ఎప్పుడూ ఎక్కడాలేని విధంగా ఒకేరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి మేధస్సు మరింత ఇనుమడించేలా, మరింత గుర్తింపు వచ్చేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత ఓ మంచి లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషిచేయాలని మంత్రి కొల్లురవీంద్ర సూచించారు.కార్యక్రమంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (ఇన్‌ఛార్జ్) ఆర్.శ్రీనివాసరావు, రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ కె.శోభన్‌బాబు, కృష్ణా తరంగ్ కన్వీనర్ డా. ఎం.కోటేశ్వరరావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ టి.శ్రీనివాస్, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, పౌష్టిక ఆహారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా న్యాయశాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్. సన్యాసి నాయుడు



**శ్రీకాకుళం,** రాయల్ జర్నలిజం వసతి గృహాలు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే పౌష్టిక ఆహారం పై ప్రత్యేక దృష్టి సారించాలని సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ వారి ఆదేశానుసారం సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ ఆర్.సన్యాసి నాయుడు రణస్థలంలో గల గవర్నమెంట్ కళాశాల నందు బిసి హాస్టల్లు 2, బాయ్స్, బిసి హాస్టల్ గర్ల్స్, లను సందర్శించి పారిశుద్ధ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు ఆహార సదుపాయాలు గురించి ఆరా తీస్తూ తగు సూచనలు ఇస్తూ పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు.



# ఓబీసీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**కేంద్ర సామాజిక, న్యాయ శాఖ మంత్రిని కోరిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

**తూర్పుకాపు, కళింగవైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాల ఓబీసీ అంశంపై..**

**విజయనగరం ఎంపీ కలిశెట్టి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లతో ప్రత్యేక భేటీ**



**శ్రీకాకుళం,**రాయల్ జర్నలిజం: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర లోని తూర్పుకాపు, కళింగవైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. దీనిపై గత 10 ఏళ్లుగా పార్లమెంటులో, ఎన్సీబీసీ కమిషన్ లో పోరాడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష లతో కలిసి కేంద్ర సామాజిక, న్యాయ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ ను ఢిల్లీలో మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తూర్పుకాపు, కళింగవైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాల్సిన ఆవశ్యకతను ఆయనకు వివరించాము. దీనిపై గతంలో ఎన్సీబీసీ ఛైర్మన్ గంగారాం ఆహిర్ ఆధ్వర్యంలో 5. సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులతో సామాజిక వేదిక నిర్వహించామని తెలిపారు. ఈ అంశంపై తాను పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైనప్పటి నుంచి డిమాండ్ చేస్తున్నామని, దీనిని ప్రాధాన్యతగా గుర్తించడంతో పాటు త్వరితగతిన రిజిస్ట్రేషన్ అమలయ్యేలా చూడాలని విన్నవించారు.

**పూండి రైల్వే స్టేషన్, బెండి గేటు అంశంపై..:** శ్రీకాకుళం జిల్లాలో అత్యంత ప్రాధాన్యమైన ఉద్దానంలో ఉన్న పూండి రైల్వే స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కలుసుకున్నారు. కరోనా ముందు పూండిలో భువనేశ్వర్ - సికింద్రాబాద్ (విశాఖ ఎక్స్ ప్రెస్), భువనేశ్వర్ - బెంగళూరు (ప్రశాంతి ఎక్స్ ప్రెస్), పూరీ - తిరుపతి ఎక్స్ ప్రెస్ రైళ్ల నిలుపుదల చేసే వారని గుర్తు చేశారు. వజ్రపుకొత్తూరు, నందిగాం, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ప్రజలు ఈఈ స్టేషన్ పైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు. ప్రాధాన్యతను గుర్తించి, ఆయా రైళ్ల నిలుపుదలను పున: ప్రారంభించాలని కోరారు. అలాగే... పూండి రైల్వే స్టేషన్ లో తాగునీరు, ప్రయాణికుల విశ్రాంతి భవనాలు, మరుగుదొడ్లు, రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దీనితో పాటు నత్తనడకన సాగుతున్న బెండి గేటు ఫ్లై ఓవర్ పనులను వేగవంతం చేసి, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని వివరించారు. వారితో పాటు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక, పట్టుదల ఉంటే పదిలో పాస్ గ్యారెంటీ



బాదంపూడి రాయల్ జర్నలిజం: 10వ తరగతిలో ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తీర్ణత సాధించుట కష్టమైన పని కాదని ,కాబట్టి ప్రభుత్వం వారు పదవ తరగతి విద్యార్థులకు ఇచ్చిన వందరోజుల ప్రణాళికలను ఫాలో అవుతూ ప్రిపరేషన్ కొనసాగించాలని ఉంగుటూరు ఎంపీడీవో శ్రీ జి ఆర్ మనోజ్ 10తరగతి పిల్లలకు సూచించారు. మంగళవారం సాయంత్రం బాదంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ ని సందర్శించి పిల్లలతో సంభాషించారు. ఈ సందర్భంగా పిల్లలను ఉత్తేజితులు చేసేందుకు ఆయన ఒక మోటివేషనల్ క్లాస్ తీసుకున్నారు. అదేవిధంగా సంబంధిత సబ్జెక్టు టీచర్స్ తో మాట్లాడి ప్రభుత్వం ఇచ్చిన వంద రోజులు యాక్షన్ ప్లాన్ ని కచ్చితంగా అమలు చేయాలని ఎక్కువగా రివిజన్ టెస్టులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 100% ఉత్తీర్ణత సాధించడానికి ఉమ్మడిగా కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో తో పాటు బాదంపూడి వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసు పంచాయతీ సిబ్బంది ఉన్నారు..

# తిరుమల వెళ్లే భక్తులూ బీ అలర్ట్.. శ్రీవారి ఆలయం దగ్గర ఈ తప్పు అసలు చేయొద్దు



అమరావతి : తిరుమలలో ఇటీవల కాలంలో తరచూ వివాదాలు జరుగుతున్నాయి. శ్రీవారి ఆలయం సమీపంలో కొందరు భక్తులు చేస్తున్న హడావిడితో మిగిలినవారు ఇబ్బంది పడుతున్నారు. టీటీడీ నిబంధనల్ని పట్టించుకోకుండా కొందరు ఫోటో షూట్‌లు చేస్తున్నారు. ఆ మధ్య వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి ఫోటో షూట్ వివాదం కాగా.. కేసు కూడా నమోదైంది. ఆ తర్వాత కడప జిల్లాకు చెందిన వ్యక్తి ఫోటో షూట్ అంశం వివాదమైంది. దీంతో విజిలెన్స్ సిబ్బంది ఆలయం దగ్గర తనిఖీలను ముమ్మరం చేశారు.తిరుమల శ్రీవారి ఆలయం దగ్గర విజిలెన్స్ తనిఖీలు చేపట్టింది. శ్రీవారి ఆలయం ముందు రీల్స్ తీసేవారిపై నిఘాను పెంచింది.. ఈ మేరకు విజిలెన్స్ సిబ్బంది ఆలయం ముందు తనిఖీలు చేశారు. ఎవరైనా భక్తులు మొబైల్స్‌లో వీడియోలు, ఫొటోలు తీస్తుంటే వారిని గమనించి ప్రశ్నించారు. కొందరు రీల్స్ తీస్తున్నట్టు అనుమానం రావడంతో వారి మొబైల్స్‌ను తనిఖీ చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమలలో ఎలాంటి వీడియోలు తీయడానికి వీల్లేదని విజిలెన్స్ అధికారులు సూచించారు. ఈ తనిఖీలు రోజూ కొనసాగుతాయని టీటీడీ అధికారులు చెబుతున్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించాలని.. ఎలాంటి తప్పులు చేయొద్దంటున్నారు.తిరుమలలో ఇటీవల వరుస వివాదాలు జరిగాయి. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి ఫోటోషూట్ వ్యవహారం వివాదాస్పదం అయ్యింది. ఆలయం సమీపంలో, పుష్కరిణి దగ్గర మాధురి, శ్రీనివాస్‌లు పర్సనల్ కెమెరామెన్లను తీసుకొచ్చి ఫోటో షూట్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు టీటీడీ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దివ్వెల మాధురికి నోటీసులు జారీ చేశారు. ఇటీవల కడప జిల్లాకు చెందిన వంశీనాథ్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయం దగ్గర ఫోటో షూట్ చేయడంపై విమర్శలు వచ్చాయి. అంతకముందు తిరుమల కొండపై కొందరు అన్యమతపరమైన రీల్స్ చేశారనే విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు.. ఈ మేరకు తనిఖీలు చేస్తున్నారు.టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రవణం విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. టీటీడీ ఛైర్మన్ శ్రవణం కేంద్రాన్ని, చిన్నారుల శిక్షణ తరగతులను అధికారులతో కలిసి పరిశీలించారు. శ్రవణం కేంద్రంలోని విద్యార్థుల సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, చిన్నారులకు ప్రధాన సౌకర్యాలను త్వరలో కల్పిస్తామన్నారు. చిన్నారుల ఉంటున్న భవణం అక్కడక్కడా వర్షా కాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు టీటీడీ పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తమ దృష్టికి తీసుకు వచ్చారని, త్వరలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. చిన్నారులకు వినికిడి యంత్రాలు సరఫరా చేయాలని, మరిం తగా పౌష్టికాహారం అందించాలని వారి తల్లులు కోరారు. శ్రవ ణం భవణంలో అక్కడక్కడా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవుతు న్నట్లు తమ దృష్టికి వచ్చిందని, తక్షణమే సాంకేతిక అంశాలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీని అభినందించారు. ఎక్స్ వేదికగా తన అభినందనలను పోస్ట్ చేస్తూ, "తిరుచా నూరులో శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉంది. ఈ పవిత్ర మైన పండుగ తమ హృదయాలను నింపడానికి అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ చిహ్నంగా పనిచేస్తుంది. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారు.టీటీడీ ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారు' అంటూ అభినంది ంచారు.

# ఒక్కసారిగా పతనమైన టమాటా ధర.. కేజీ ఎంతో తెల్సా..?


అమరావతి : నిన్న మొన్నటి వరకూ టమాటా ఓ మోత మోగించింది. కొనాలంటేనే భయపడేలా చేసింది. సెంచరీ కొట్టి టమాటా సామాన్యులకు సవాల్ విసిరింది. ఆ తర్వాత.. చాలారోజుల వరకూ అరవై రూపాయలు.. కొద్దిరోజుల నుంచి నలభై రూపాయలు పలుకుతోంది. అయితే.. మారుతున్న మార్కెట్ పరిస్థితులతో టమాటా రేటు చిన్నగా దిగొచ్చింది. కొంతకాలంగా హెచ్చుతగ్గులతో నడుస్తున్న టమాటా ధర.. ఇప్పుడు ఒక్కసారిగా పతనమయింది. ఎంతలా అంటే.. ఊహించని రేంజ్‌లో పడిపోయింది. కిలో వంద రూపాయల వరకూ పలికిన టమాటా.. ఇప్పుడు ఒక్కరూపాయికి చేరుకోవడం టమాటా రైతులకు షాకిస్తోంది.కర్నూలు జిల్లా పత్తికొండ మార్కెట్లో టమాటా ధర కుప్పకూలి ఒక్క రూపాయికి పడిపోయింది. కిలో టమాటా రూపాయి పలకడంతోపాటు రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. తెచ్చిన పంటను కొనడానికి కూడా ఎవరూ ముందుకు రాకపోవడంతో టమాటాలను రోడ్డు పక్కన పారబోసి వెళ్లిపోయారు రైతులు. అయితే.. పలు ప్రాంతాల నుంచి భారీగా టమాటా దిగుబడి వస్తుండటమే రేటు పడిపోవడానికి కారణమంటున్నారు స్థానిక రైతులు. సరుకు ఎక్కువ ఉండడంతో మార్కెట్‌లో టమాటా కొనేవారు లేకుండా పోయారని చెప్తున్నారు. ప్రధానంగా.. సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకూ పంట దిగుబడి తక్కువగా ఉండడంతో టమాటా ధర ఎక్కువగా ఉంటుందంటున్నారు వ్యాపారులు.. అదే సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతులు తక్కువగా వస్తుంటాయని తెలిపారు. కానీ.. డిసెంబర్ నుంచి టమాటా పంట చేతికి వస్తుండడంతో.. అన్ని మార్కెట్‌లలో రాశులు పోసి రైతులు విక్రయించేందుకు సిద్ధమవుతుండడంతో టమాటా ధర తక్కువగా ఉంటుందని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా.. పతనమవుతున్న టమాటా ధర.. రైతులకు కన్నీళ్ల మిగుల్చుతోంది.

# వారం రోజులు అడవిలోనే.. దారితెలీక, తిండిలేక, బిక్కుబిక్కుమంటూ.. వృద్ధురాలి యదార్థ(దీన)గాథ..!



హైదరాబాద్ : 71 ఏళ్లు వృద్ధురాలు.. వారం రోజుల పాటు అడవిలో ఉంది. కావాలని కాదండోయ్.. దారి తప్పిపోయి. ఇంటికి వెళ్లేందుకు దారి వెతుకుతూ.. తిండిలేక వారం రోజుల పాటు కేవలం నీళ్లతోనే కాలం గడిపింది. చిరుత పులులు, క్రూర మృగాలు, పాములు ఉన్న అడవిలో బిక్కుబిక్కుమంటూ.. కాళ్లకు చెప్పులు లేకున్నా, కాళ్లలో సత్తువ లేకున్నా.. ఇంటికెళ్లే దారిని వెతుకుతూనే ఉంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, అటవీ శాఖ అధికారులు.. అందరూ కలిసి జల్లెడ పట్టినా లాభలేక.. ఇక ఆశలు సన్నగిల్లుతున్న సమయంలో.. అత్యంత దీనమైన స్థితిలో ఆ వృద్ధురాలు కనిపించింది. ఇది కథ కాదు.. ఓ వృద్ధురాలి యదార్థ దీన గాథ.ఎప్పుడూ వెళ్లే అడవే.. అలవాటైన దారులే.. కానీ ఆరోజు ఎందుకో ఆమె దారితప్పిపోయింది. ఇంటికి వెళ్లే దారి మర్చిపోయింది. ఎంత వెతికినా ఇంటికెళ్లే తోవ మాత్రం కనిపించలేదు. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా వారం రోజుల పాటు అడవి నుంచి ఇంటికెళ్లే దారిని వెతుకుతూనే ఉంది. తిండి లేదు, ఒంట్లో సత్తువ లేదు, కాళ్లకు చెప్పులూ లేవు.. ఎటు నుంచి ఏ జంతువు వచ్చి మీద దూకుతుందో.. ఏ పురుగుపుట్ర వచ్చి కాటేస్తుందో అనే భయం మాత్రం ఉంది. బిక్కుబిక్కమంటూనే.. ఇంటికెళ్లే దారి దొరుకుతుందేమోనని ఆశగా వెతికింది.. తిరిగి తిరిగి కాళ్లలో సత్తువలుడిగిపోయినా.. అరికాళ్లల్లో ముళ్లులిరిగినా.. ఎలాగైనా ఇంటికెళ్లాలన్న ఆశతో ఒంట్లో శక్తిని కూడగట్టుకుని.. మరీ వెతకసాగింది. అయినా ఇంటికి దారి మాత్రం కనిపించలేదు. కూడగట్టుకున్న శక్తి కూడా అడుగంటిపోయిన వేళ ఓ చెట్టు మొదటన కూలడి పోయిన ఇక ఇంటికి చేరుకోలేనేమో అని అనుకుంది.అదే సమయంలో.. అడివంతా వెతికి వెతికి అలసిపోయి.. చివరికి ఆశలు వదిలేసుకున్న కుటుంబసభ్యులకు.. అత్యంత దీనస్థితిలో చెట్టుని పట్టుకుని అవ్వ కనిపించింది. ఆమెను చూసి.. అడుగంటిపోయిన వారి ఆశలకు ఒక్కసారిగా జవసత్వాలు లేచొచ్చాయి. బతుకు జీవుడా అంటూ ఆ ముసలావిడ.. ఇంటికి చేరింది. ఇదేదో చిన్నపిల్లలకు చెప్పే కట్టుకథ కాదు. మహబూ బ్‌నగర్ జిల్లాలో జరిగిన యథార్థ గాథ.మహబూబ్‌నగర్ పురపాలిక పరిధి అప్పన్నపల్లికి చెందిన చంద్రమ్మ (71) అనే వృద్ధురాలు.. తనకున్న ఏడు మేకలను మేపేందుకు రోజూ మయూరి పార్కు సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లేది. రోజూ చీకటిపడేలోపు జీవాలను తోలుకుని ఇంటికి తిరిగి వచ్చేసేది. కానీ.. గత నెల (నవంబర్) 30న మాత్రం అలా జరగలేదు. మేకలను తీసుకుని చంద్రమ్మ అడవికి వెళ్లగా.. సాయంత్రం సమయంలో మేకలు ఇళ్లు చేరుకున్నాయి కానీ.. చంద్రమ్మ మాత్రం తిరిగిరాలేదు. గమనించిన కుటుంబ సభ్యులు.. వచ్చే తోవలో ఎవరైనా కలిస్తే మాట్లాడుతూ కూర్చుడిపోయి ఒదేమోనని.. అనుకున్నారు. కానీ.. ఎంత రాత్రయినా సరే ఇంటికి రాకపోవటంతో.. అంతటా వెతికారు. ఎక్కడా కనిపించకపోయే సరికి.. అదే రాత్రి మహబూబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అటు చంద్రమ్మ కుటుంబసభ్యులతో పాటు గ్రామస్థులు కూడా కలిసి అటు అటవీ ప్రాంతంలో గాలించారు. ఇటు పట్టణంలో, కల్లు కంపౌండ్లు ఇలా ఆమె వెళ్లే ప్రతి చోట వెతకసాగారు. అయితే.. చంద్రమ్మ తప్పిపోయిన విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలపగా.. మయూరి పార్కు సమీపంలో అక్కడకక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించారు. సిబ్బందిగా ఏర్పడి అటవీ ప్రాంతంలో 4 రోజుల పాటు గాలింపులు చేపట్టినా చంద్రమ్మ ఆచూకీ మాత్రం కనిపించలేదు. ఎట్టకేలకు డిసెంబర్ 5న అటవీలోని వాచ్ టవర్ ప్రాంతంలో వృద్ధురాలు ఉన్నట్లు సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యం ద్వారా గుర్తించారు.వెంటనే.. అటవీ శాఖ అధికారులు చంద్రమ్మ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. హుటాహుటిన వాచ్ టవర్ ప్రాంతానికి చెరుకుని రాత్రి వరకు వెతికినా చంద్రమ్మ మళ్లీ మిస్సయింది. తిరిగి తర్వాతి రోజు (డిసెంబర్ 6న) కూడా.. కుటుంబసభ్యులు, అటవీ శాఖ అధికారులు చంద్రమ్మ కోసం వాట్ టవర్ చుట్టుపక్కన ప్రాంతాల్లో వెతుకుతుండగా.. నడిచేందుకు ఏమాత్రం సత్తువలేక.. ఓ చెట్టును పట్టుకుని దయనీయ స్థితిలో కనిపించింది చంద్రమ్మ.దీంతో చంద్రమ్మను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఇంటికి చేర్చారు. ఆశలు వదిలేసుకుంటున్న సమయంలో.. చంద్రమ్మ ప్రాణాలతో ఇంటికి చేరడంతో కుటుంబసభ్యుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. వారం రోజులైనా తమ అమ్మ దొరకకపోవటంతో ఆశలు వదులుకున్నామని.. గాలింపు చర్యలు చేపట్టి తన తల్లిని ఆచూకీ తెలుసుకునేందుకు సహకరించిన అటవీ శాఖ అధికారులు, గ్రామస్థులకు చంద్రమ్మ కుమారుడు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపాడు.మరోవైపు.. తాను చిన్నప్పటి నుంచి అటవీ ప్రాంతానికి వెళ్తున్నానని.. కానీ ఎప్పుడూ ఇలా కాలేదని చంద్రమ్మ చెప్పుకొచ్చింది. ఇంటికి వచ్చే దారి దొరకక.. వారం రోజులుగా అడవిలోనే తిరుగుతూ ఉన్నానని తన అనుభవాలు తెలిపింది. వారం పాటు నీళ్లు మాత్రమే తాగి.. ఎక్కడపడితే అక్కడ పడుకున్నానని వివరించింది. కాళ్లకు చెప్పులు కూడా లేకపోవడంతో ముళ్లు గుచ్చుకొని నరకయాతన పడ్డానని తన అనుభవాలు తెలిపింది. ఎటునుంచి ఏ జంతువు వచ్చి మీద దూకుతుందోనని.. ఏ పామో, తేలో కాటేస్తుందేమమోనని బిక్కుబిక్కుమంటూ కాలం గడిపానంటూ చంద్రమ్మ తన అటవీ ప్రయాణాన్ని వివరించింది.

# 70వ వసంతంలోకి నాగార్జుసాగర్ డ్యాం.. తెలుగు రాష్ట్రాలకు సంజీవిని



అమరావతి :మానవమేదో వికాసానికి ప్రతీక. భారత దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అత్యుత్తమ కీర్తి చంద్రిక. శ్రమ శక్తిని రుజువు చేసిన కరదీపిక. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా పైరు పచ్చలతో సింగారించిన అద్భుత నిర్మాణ సౌధం నాగార్జునసాగర్ ప్రాజెక్టు. అసమానమైన రాతి కట్టడంగా రూపు దాల్చిన శ్రమ సౌధం. లక్షల మంది శ్రేయాన్ని అక్షయనం చేసిన శిలాక్షరమైన ఈ నవ దేవాలయానికి (డిసెంబర్ 10వ తేదీ) నేటితో 69 ఏళు నిండి 70వ వడిలోకి అడుగపెట్టింది.తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఈ మహా కట్టడం మహోన్నతమైన మానవ ప్రయత్నానికి మరుపురాని నివాళిగా నిలుస్తోంది. కరువు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టు అవసరమని భావించి నల్లగొండ జిల్లా నందికొండ వద్ద కృష్ణానదిపై ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి పాలకులు నడుం బిగించారు. ఇంతటి అపురూపమైన ఈ ప్రాజెక్టుకు సరిగ్గా 69 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జునసాగర్ వద్ద శంకుస్థాపన చేశారు.

**ఆనాటి ఆలోచన..నేటి సాగర్ జలాశయం..:** 1900 సంవత్సరం నుంచి కృష్ణానదిపై రిజర్వాయర్ నిర్మించాలనే ఆలోచన నాటి బ్రిటిష్ పాలకులకు కలిగింది. కృష్ణా జలాలు సద్వినియోగం చేసుకోవాలని తొలి నుంచి జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన ముక్త్యాల రాజా ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకలి చావులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాలని నవభారత నిర్మాత, తొలి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయించారు. ఇందుకోసం తొలి పంచవర్ష ప్రణాళిక నుంచే సాగునీటి పథకాలు, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే దక్షిణాదిన నాగార్జునసాగర్‌కు శ్రీకారం చుట్టారు

ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత రాతి కట్టడం.. : 1955 డిసెంబర్ 10వ తేదీ నుంచి రోజుకు 45 వేల మంది 12 ఏళ్ల పాటు శ్రమించారు. మొత్తం 19 కోట్ల 71 లక్షల మంది ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుని ప్రపంచంలోనే అతి పెద్ద మానవ నిర్మితమైన కట్టడాన్ని ఆవిష్కరించారు. దీన్ని 1964లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కాలువలకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం రూ.98 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయింది. ఇప్పుడైతే వేలకోట్ల రూపాయలు వెచ్చించిన సాధ్యం కాని పని.

ఆధునిక దేవాలయంగా నాగార్జుసాగర్.. : భారత తొలిప్రధాని పండిట్ జనహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన సందర్భంలో నాగార్జున సాగర్‌ను 'ఆధునిక దేవాలయంగా' అభివర్ణించారు. ధాన్యాగారంగా విరాజిల్లి, ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి తోడ్పడింది. వ్యవసాయాభివృద్ధికి, దాని ద్వారా గ్రామీణ ఆర్థిక వికాసానికి సాగర్ జలాశయంతో బీజం పడింది.

**ప్రాజెక్టు ప్రత్యేకతలు.. :** ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు అన్నీ ఇన్ని కావు. ప్రపంచంలోనే అతిపెద్ద రాతి కట్టడంగా ఉన్న ఈ ప్రాజెక్టు 110 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగిన జలాశయం ఉంది. గరిష్ట నీటి సాయి మట్టం 590 అడుగులతో 408 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. మొత్తం ఆనకట్ట 5 కిలోమీటర్ల పొడవు కాగా, ప్రధాన డ్యాం 1.7 కిలోమీటర్లు, కుడి ఎర్త్ డ్యాం 1.8 కిలోమీటర్లు, ఎడమ ఎర్త్ డ్యాం 2.5 కిలోమీటర్లు ఉంది. 26 క్రస్ట్ గేట్లతో అద్భుతంగా నిర్మించారు. ప్రపంచంలోనే అత్యధిక డిశ్చార్జి సామర్థ్యం కలిగిన కాలువగా కుడి కెనాల్‌కు పేరుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో కట్టిన ఈ ప్రాజెక్టు దేశంలోని ప్రాజెక్టులకు తల్లి లాంటిది.

22 లక్షల ఎకరాలకు సాగునీరు : తెలుగు రాష్ట్రాల్లోని ఐదు జిల్లాల్లో కుడి, ఎడమ కాలువల ద్వారా 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు.. వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తోంది. కోట్ల గొంతుకలను తడుపుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు ఇది. హైలెవల్, లోలెవల్ కెనాల్ ద్వారా మరిన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎఎమ్మార్పీ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 600గ్రామాలకు తాగునీరు అందిస్తుంది.

**తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ వెలుగులు :** తెలుగు రాష్ట్రాలకు వరప్రదాయినిగా కాకుండా విద్యుత్ వెలుగులను కూడా అందిస్తోంది. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్.. సాగు, తాగు నీరే కాదు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్తు వెలుగులను కూడా విరజిమ్ముతోంది. ఇది జాతీయ గ్రిడ్‌కు విద్యుత్ ఉత్పత్తికి కూడా మూలం. కుడి కాలువ విద్యుత్తు కేంద్రం ద్వారా 90 యూనిట్లు, ఎడమ కాలువ ద్వారా 60 యూనిట్లు విద్యుత్తు, మెయిన్ పవర్ హౌజర్ నుంచి 815మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది.

చారిత్రాక ప్రాంతంలో సాగర్ నిర్మాణం : నాగార్జున కొండ ప్రాంతంలో ఒకనాడు నెలకొన్న విజయపురి పట్టణం జలాశయంలో అంతర్భాగమైనప్పటికీ నేడు చారిత్రిక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉపయోగపడుతోంది. బుద్ధ భగవానుడి సందేశం.. ఆచార్య నాగార్జునుడి బోధనలతో ఈ ప్రాంతం చారిత్రాకంగా ప్రాధాన్యత ఏర్పింది. సాగర్ నిర్మాణ త్రవ్వకాల్లో అనేక బౌద్ద చరిత్ర ఆనవాళ్లు, 30 బౌద్ధ విహారాలు, దేవాలయాలు, విగ్రహాలు వెలుగుచూడగా వాటిని సాగర్ కొండపై మ్యూజియంలో కొలువుతీర్చారు

సిరులు పండిచుకున్న రైతులు : జలాశయం నిర్మాణం తర్వాత అన్ని రంగాలలోనూ రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల జీవన నాగరికత, సుఖ సంతోషాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు దోహదపడింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయకట్టు రైతులు సిరులు పండించుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తర్వాతే నోట్లోకి నాలుగు వేళ్లు వెళ్లాయని రైతులు చెబుతున్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న తమకు ఈ ప్రాజెక్టు దేవాలయంగా మారిందని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు వల్లే అన్నం మెతుకులు తింటున్నామని దేశానికి అన్నం పెడుతున్నామని ఆయకట్టు రైతులు చెబుతున్నారు

**ప్రపంచ పర్యాటక కేంద్రంగా నాగార్జునసాగర్ :** ఇది ఒక ప్రపంచ పర్యాటక కేంద్రం. ప్రాజెక్టును చూడటానికి ప్రపంచంలోని పర్యాటకులు వస్తుంటారు. వానాకాలంలో కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత కట్టడంగా ఉన్న ఈ డ్యాంను చూసేందుకు పర్యాటకులు ఇష్టపడుతుంటారు. సాగర జలాల్లో తేడాతో సాగే బోట్ ప్రయాణం పర్యాటకులను ఎంతో ఆహ్లాదపరుస్తుంది. ఆచార్య నాగార్జున నేల ఇది. సాగర్ రిజర్వాయర్ మధ్యలో ఉన్న నాగార్జునకొండ మ్యూజియాన్ని, సాగర్‌లోని బుద్ధవనాన్ని తిలకించేందుకు ప్రపంచం నలుమూలల నుంచి బౌద్ధ సన్యాసులు బౌద్ధులు వస్తుంటారు.

**నెరవేరని లక్ష్యం :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ లక్ష్యం నేటికీ నెరవేరలేదు. ఆనాడు తవ్విన కుడి, ఎడమ కాల్వలు కాలక్రమేణా దెబ్బతిని చివరి భూములకు నీరందే పరిస్థితి లేకుండాపోయింది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సాగర్ ప్రాజెక్టు కింద చివరి భూములకు కూడా నీరందించాలని సంకల్పించి ప్రపంచ బ్యాంకు రుణంతో సాగర్ ప్రాజెక్టు ఆధునికీకరణకు శ్రీకారం చుట్టారు. ఆ పనులు 2017లో పూర్తయ్యాయి. కానీ పనుల్లో నాణ్యత లేని కారణంగా గతేడాది రెండు సార్లు కాలువకు గండ్లు పడ్డాయి. నేటికీ చివరి భూములకు నీరందడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

ప్రస్తుతం జలవివాదాలకు కేంద్రంగా : వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన ప్రతిసారి తెలుగు రాష్ట్రాల మధ్య జలవివా దాలకు కేంద్రంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు మారుతోంది. కృష్ణా జలాల పంపిణీ, ప్రాజెక్టు పర్యవేక్షణ, నిర్వహణ విషయంలో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. అప్పుడప్పుడు ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి.

# The imperative of continuous learning in India's AI-driven future

The rapid growth of AI, has intensified the demand for skilled professionals. Yet, a stark talent gap threatens this progressTechnology has become an integral part of our daily lives and work, making continuous learning essential to stay relevant. The rapid adoption of automation and advanced digital technologies, such as artificial intelligence (AI), is not just transforming industries but also reshaping the skills employers expect from their workforce. By 2027, it is projected that 80 per cent of engineering roles will require employees to undergo training and development to meet the changing demands brought about by AI advancements, according to Gartner.In India, the demand for skilled professionals in technology-driven fields, especially AI, is growing significantly. Reports by BCG and NASSCOM indicate that the AI market in the country could grow to $17 billion by 2027, with an annual growth rate of 25–35 per cent. However, this growth is accompanied by a stark shortage of experts in advanced technologies. NASSCOM estimates that over a million skilled engineers specialising in AI and related technologies will be needed in the coming years. Alarmingly, the talent gap could rise from 25 per cent to nearly 30 per cent by 2028, emphasising the critical need for skill development among both new graduates and experienced professionals.One significant challenge is the disconnect between formal education and the practical skills required in the job market. Every year, approximately 1.5 million engineering graduates enter the workforce in India, yet only a fraction secure jobs aligned with their field of study. This mismatch is not due to a lack of opportunities but stems from the gap between the theoretical knowledge imparted in academic institutions and the hands-on skills sought by employers. Beyond technical expertise, companies now prioritise candidates with interpersonal skills and emotional intelligence, essential for thriving in collaborative and dynamic work environments.The India Skills Report 2024 highlights this concern, noting that while some states, such as Telangana, have made strides in job preparedness among the 18 to 21 age group, critical skill gaps persist. For roles reliant on AI and emerging technologies, the gap ranges from 60 per cent to 73 per cent. These statistics underscore the urgent need for educational institutions to revamp their curricula to better align with industry demands.Updating academic programmes is vital to bridging this gap. Universities and colleges must incorporate industry trends and practical learning experiences into their courses. Today's workforce needs to think critically across disciplines and understand the broader implications of technology on economic, social, and cultural contexts.




Flexible and continuous education plays a pivotal role in closing the divide between academic knowledge and the realities of the job market.Digital learning platforms offer a promising solution in this context. With over 50 per cent of Indians actively using the internet, online education provides accessible opportunities to acquire new skills. Edtech platforms specialising in skill enhancement allow individuals to enroll in tailored courses and programmes, preparing them for rapidly evolving job landscapes.The benefits of continuous learning extend beyond career advancement. Employees who are adaptable and committed to enhancing their knowledge contribute to organisational innovation and help businesses navigate shifting market dynamics. For instance, as AI becomes more integrated across industries, the demand for experts in these technologies will continue to rise. Forward-thinking companies are already investing in employee training programs to stay competitive and ensure their teams are equipped to handle emerging challenges.Despite these efforts, many traditional educational institutions struggle to meet industry needs. Relying heavily on lecture-based teaching, these institutions often focus on theoretical knowledge at the expense of practical skills. Students have limited access to industry-standard equipment or opportunities for hands-on problem-solving, leaving them ill-prepared for the workforce. Integrating real-world applications into academic learning bridges the gap between theoretical instruction and practical expertise, ensuring graduates are ready to meet employer expectations.Upskilling is not just about addressing current deficiencies—it involves cultivating a mindset of continuous improvement. In a world where industries evolve rapidly and the shelf life of skills is shrinking, professionals must adapt to new technologies and methodologies quickly. Skills once considered indispensable can become obsolete within a few years, making the ability to learn and relearn critical for success in today's professional environment. For individuals and organisations alike, embracing continuous education is a strategic move to navigate the present and excel in the future.

# Superpower retreats and their fallout

Russians abandoning Assads is a stark reminder of the fact that promises of steadfast allegiance can falter when geopolitical will and resources waneThe Vietnam War was fought between the forces of the North (supported by the Soviet Union and China) and those of the South (supported by the United States of America). While it lasted twenty years (1955 to 1975) the direct involvement of the American troops lasted about a decade from 1965 onwards. The scars of 58,281 US fatalities and 303, 644 wounded had tired the spirits, emotions and morale of the Americans, and they secretly negotiated a pull-out plan under the garb of the Paris Peace Accords that the Americans knew would not hold up.The Americans made many insincere and knowingly immoral promises to intervene on behalf of its ally, the Southern side, but when the push came to shove, it pushed the Southern side under the bus with non-intervention or support. Later day US President Ronald Reagen was to coin the term 'Vietnam Syndrome' to suggest a reluctance to support an international military intervention, beyond a point. A similar reneging of support after almost a decade of direct military intervention was to face the Soviet-propped puppet government of Afghanistan, under Mohammad Najibullah.Ultimately the political and popular will of the Soviets had waned as the human and financial cost of continuing the war in Afghanistan had waned. A few years later, exactly as it had happened in Vietnam, the Afghan government was ousted in a bloody offensive and



Najibullah's corpse was dragged behind a truck through the streets of Kabul. Eventually, the Soviets left him to his fate. It was the sort of end of a regime that was far less than ideal as the land of many 'Great Games' earlier i.e., Afghanistan, had seen similar consequences of bloodlust with the British troops leaving Afghanistan in Jan 1842 (only one survivor had managed to reach the British controlled township of Jalalabad). Sadly, even Najibullah's ouster wasn't to be the last of the 'abandoning' of a regime in Kabul.In 2021, an exhausted and dispirited American force 'abandoned' its ally i.e., the Ashraf Ghani government, in Kabul on the pretext of a deal signed between the Taliban and the US in Doha.Everyone knew that the deal would not hold up and lo behold the Taliban stormed into Kabul, soon after. The 'longest war in US history' with a two trillion financial cost, a no-win situation, and mounting pictures of 'US body bags' had yet again forced the Americans to push their ally under the bus.

By blindsiding its purported ally, the Americans had unilaterally let down its ally after making promises to defend the same. Afghan Vice President Amrullah Saleh was left mocking the US on its pusillanimous stand, "when a superpower decided to become a mini power".Recently, and yet again, it was the decisive reluctance of a major power and ally i.e., Russia and Iran, that left the beleaguered Syrian Government of Bashar Al Assad, to its inevitable fate and within days of some token support, the Syrian capital of Damascus fell to rebels, who routed the Russia-Iran supported Bashar Al Assad regime. To be fair, the 'abandonment' of Bashar Al Assad cannot be compared to the Vietnam or Afghanistan situations, as the principal power behind the Syrian regime no longer had the wherewithal to continue supporting, even if they wanted to.Russia is already bleeding and reeling under the humiliating and costly stalemate on the Ukrainian front, whereas the Iranians and their strategic regional proxies (e.g. Hezbollah and the Houthis) were getting systematically decimated and attacked with literal impunity.After the Syrian rebels had taken over Idlib and were dashing the next profile target of Homs, the Russian fighter planes did bomb some rebel strongholds, but it simply wasn't enough. Soon, the Syrian rebels made the kill for Damascus, and the isolated and unsupported forces of Bashar Al Assad simply couldn't hold on. History repeated itself and in the face of supporting foreign allies failing the regime, it was tantamount to pushing the same under the bus!The lessons are substantial for other regions facing similar belligerence or circumstances i.e., counting on declared allies cannot be assumed, definitely and certainly not, infinitely. When there were grave tensions on Indo-Sino borders in 2020, then President Donald Trump (author of a book aptly titled, 'The Art of Deal') made meaningless offers to 'negotiate' between the two sides, as opposed to denouncing Chinese expansionism and aggression, unequivocally. While certain military orders with Delhi were indeed signed and expedited – the same made great transactional and commercial sense to the American defence sector. This is something that the already cornered Ukrainian President Zelensky must be fearing as President-elect Donald Trump sheepishly talks about yet another 'deal' to supposedly end the Russia-Ukraine war. History is instructive of the consequences that await whenever similar 'deals' (read, abandonment) are made by a Superpower, be it the Americans or most recently, the Russians in Syria. Reveling on the latest situation in Syria, Donald Trump tweeted, "Assad is gone. He has fled his country.His protector, Russia...led by Vladimir Putin, was not interested in protecting him any longer" – while it is true, it has been no different for the US, throughout history. Trump too has the blood of letting down Afghanistan on his hands.

# Mumbai BEST bus crash: Death toll climbs to 7; experts examine vehicle



The death toll in the BEST bus accident in Mumbai has risen to seven, officials on Tuesday said as experts inspected the wet leased vehicle to ascertain if it had any mechanical fault.As many as 42 other persons were also rushed to various hospitals after being injured in the incident on the SG Barve Marg in Kurla (West) at around 9.30 pm on Monday when the bus dashed into pedestrians and some vehicles after its driver lost control over the wheels, they said.Maharashtra Chief Minister Devendra Fadnavis on Tuesday expressed deep sorrow over the loss of lives in the incident and prayed for the speedy recovery of the injured persons.In a message on X, Fadnavis announced a financial assistance of Rs 5 lakh to the kin of each of the deceased from the Chief Minister's Relief Fund.The medical expenses of the injured will be covered by the Brihanmumbai Municipal Corporation and the Brihanmumbai Electric Supply and Transport (BEST) undertaking, he said."We stand with the families of those who lost their lives in this unfortunate incident. I pray for the speedy recovery of the injured," the CM said.Necessary instructions had been issued to ensure the victims and their families receive prompt assistance, he assured.The BEST bus, after ploughing through pedestrians and vehicles, entered into a residential society, Buddha Colony, and came to a halt, the officials said.Three deaths were reported on Monday.A civic official on Tuesday said the death toll in the incident has gone up to seven.The official said a total of 49 persons were rushed to various hospitals after the accident.Of them, 35 were taken to the civic-run Bhabha Hospital in Kurla. Two of them were brought dead, while two others were declared dead after admission at the medical facility, the official said.Later, six injured persons were shifted from the Bhabha Hospital to Sion Hospital where one of them died during treatment.Out of the total 49 injured, three were rushed to the private Kohinoor Hospital nearby where one person was declared dead, while the condition of the other two was reported to be critical.Six other injured persons were taken to the private Habib Hospital where one of them was declared dead while the others were undergoing treatment.Four police personnel were also injured in the accident. They were admitted to the civic-run Seven Hills Hospital and their condition was stable.Besides, a 35-year-old man was admitted to the private City Hospital in Kurla, the official said.Police took the bus driver, Sanjay More, into custody after the incident and he was booked on charges of culpable homicide not amounting to murder, as per officials.His blood samples were also collected to examine whether he was under the influence of alcohol, an official said.In details shared with the media after more than five hours of the accident, BEST said "as per the initial information, the driver lost control of the bus".Further commenting on the accident, in which several vehicles were dragged or damaged along the way, the transport body said the bus "speed accelerated" after the driver lost control over the wheels.A BEST official said the bus suffered extensive damage on its front portion and windscreen and some window glasses were also shattered in the accident.The bus was removed from the spot with the help of a crane and an earth mover machine at around 12.30 am on Tuesday and brought to Kurla depot by 1.15 am.A team of motor vehicle inspectors examined the bus to find out if there was any mechanical problem in it. They will submit a report to police on the basis of their findings, sources at the Regional Transport Office (RTO) said.The bus was a 12-metre long electric vehicle manufactured by Hyderabad-based Olectra Greentech and it had been taken by BEST on wet lease, an official earlier said.No official communication was received so far from the wet leasing company EVEY Trans and Olectra on the accident.Meanwhile, the Mumbai police shut the SG Barve Marg, connecting to Kurla station, for traffic movement.As a result, BEST was operating buses on as many as 10 routes from other nearby locations instead of plying to Kurla station, an official from the transport body said.Barve road is one of the busiest routes connecting to Kurla station.Scores of passengers travel in buses from Kurla bus stand located on Barve road to reach the Bandra-Kurla Complex and other location.

# Shocking 38% Plunge: Indian Students Face Visa Crisis in the US!

The scene of worldwide instruction is associated with a tremendous, ever-changing tide, where waves of opportunity can rapidly move to streams of instability. Within the wake of a post-pandemic surge, Indian understudies have found themselves facing a critical downturn in the issuance of F-1 understudy visas to the United together States. Concurring to the most recent information from the US State Office, there has been an emotional 38cline in F-1 visas issued to Indian understudies amid the primary nine months of 2024, dropping from 103,495 in 2023 to a fair 64,008 this year. This stark decrease marks the lowest level of visa issuances since the widespread started, reflecting an upsetting slant for aspiring students.The examination of visa insights uncovers that this decrease isn't confined to Indian understudies alone; in any case, it is particularly articulated in their case. Chinese understudies, who speak to the moment's biggest worldwide cohort within the US, experienced an 8-crease in visa issuances during the same period. Whereas Indian understudies surged ahead to end up the biggest gather of worldwide understudies in US colleges for the 2023-24 scholarly year-totalling 331,000 compared to 277,000 from China-the later drop in visa endorsements raises questions around future enrollment patterns and understudy inclinations.A few components contribute to this downturn. Reports propose that authoritative delays and tensions encompassing visa handling may hinder potential candidates. Outstandingly, around 20,000 student visa arrangement spaces distributed for Indian citizens went unused amid top application months this year. As students weigh their alternatives, numerous are turning their look towards elective goals such as Canada and the UK, which offer more favourable movement arrangements and instructive openings. Vibha Kagzi, CEO at ReachIvy.com, emphasizes that while the US remains a favoured goal for numerous, the expanding challenges in securing visas




see Tom lead to a broader move in understudy inclina tions.Looking forward, in the event that current patterns hold on, we may witness a critical reconfiguration in the universal instruction flow. The continuous decrease in F-1 visa issuances could flag a future where elective consideration goals pick up noticeable quality over conventional powerhouses just like the US. As students adapt to changing circumstances and look for more open ways to instruction overseas, it is likely that nations advertising streamlined forms and strong situations will develop as unused pioneers in pulling in worldwide ability.

# Is Travel to India Risky for U.S. Indians? Visa Dread Deepens



As the winds of alter clear over the Joined together States, numerous Indians living overseas are feeling a developing sense of unease around returning to their country. With the looming introduction of President Trump on January 20th, concerns are mounting over potential complications with visa stamping. The prospect of delays or issues at U.S. offices in India has cast a shadow of trepidation, taking off numerous to ponder in the event that they will be able to return easily to their lives in America.This unea siness isn't unwarranted; past encounters have cleared out a waiting fear among travellers with respect to long hold-up times and specialized glitches at offices. Migration attorneys and online gatherings are buzzing with cautionary exhortation, encouraging travellers to fastidiously get ready their records and brace themselves for conceivable mishaps. For those holding H-1B and other non-immigrant visas, the stakes are especially high, as re-stamping is pivotal for re-entry into the U.S., making the thought of being stranded in India an overwhelming reality.Whereas there has been no official caution issued, remaining educated and taking proactive measures is basic for anybody arranging to travel. Specialists suggest that people check for upgrades from U.S. departments and look for direction from migration lawyers to explore this dubious scene viably. The fear of being caught in bureaucratic limbo looms expansive, inciting numerous to rethink their travel plans through and through.As this circumstance unfurls, one can foresee that in the event that these concerns continue without determination, we may see a noteworthy decay in travel from the U.S. to India among the Indian diaspora. The swell impacts might reshape family elements and social ties, as instability around visa forms may prevent future visits and have an enduring effect on transnational connections.


# Same Caller Targets Pawan Kalyan, Minister Anitha!

In a chilling twist of fate, the office of Andhra Pradesh Deputy Chief Minister Pawan Kalyan has become the focal point of a threatening plot. Recently, Kalyan received a threatening phone call that echoed with threats of violence, as an anonymous caller vowed to eliminate him. This unsettling communication has sent shockwaves through the political landscape, painting a portrait of fear and uncertainty that looms over the state's leadership.The gravity of the situation has ignited a firestorm on social media, where users have speculated wildly about the motives behind these threats. As details emerge, it becomes clear that this is not an isolated incident; the same caller had previously issued death threats to Home Minister Anitha using the same phone number. This alarming



connection between threats directed at two high-ranking officials has sparked intense discussions about safety and security within Andhra Pradesh's political sphere. Authorities are taking this matter seriously. Home Minister Anitha has already engaged in discussions with DGP Dwarka Tirumala Rao, demanding swift action to apprehend the individual responsible for these alarming calls. The Andhra Pradesh Police are now on high alert, launching a comprehensive investigation to track down the perpetrator and ensure the safety of its officials. With tensions rising, the public watches closely as this dramatic saga unfolds.As this unsettling narrative continues to develop, one can only speculate on its implications for the future of political safety in Andhra Pradesh. If these threats remain unchecked, they could set a dangerous precedent, leading to increased fear among public officials and potentially stifling democratic discourse in the region. The coming days will be crucial in determining whether justice will prevail or if this dark chapter will deepen into a more pervasive crisis.







# ఆయనెంటో అందరికీ తెలుసు.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదు



అడిలైడ్ టెస్ట్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు ఓటమి తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విమర్శకులకు టార్గెట్‌గా మారాడు. ఆస్ట్రేలియాతో ఈ అవమానకర ఓటమి తర్వాత, చాలా మంది మాజీ దిగ్గజాలు రోహిత్ శర్మపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందులో ఇప్పుడు మాజీ ప్రపంచ ఛాంపియన్ కెప్టెన్ కపిల్ దేవ్ కూడా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. 1983లో భారత క్రికెట్ జట్టుకు ప్రపంచకప్ టైటిల్ అందించిన మాజీ కెప్టెన్ కపిల్ దేవ్, ప్రస్తుత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు మద్దతుగా నిలిచాడు. ఈ బలమైన ఆల్‌రౌండర్ రోహిత్‌కు అనుకూలంగా ఉన్నాడు. ఇకపై ఎవరికీ తనేంటో నిరూపించుకోవాల్సిన అవసరంలేని ఆటగాడు రోహిత్ శర్మ అని చెప్పుకొచ్చాడు.

**రోహిత్ శర్మకు మద్దతుగా నిలిచిన కపిల్ దేవ్..**

భారత మాజీ ప్రపంచ ఛాంపియన్ కెప్టెన్ కపిల్ దేవ్ గోల్ఫ్ క్లబ్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఢిల్లీ చేరుకున్నారు. రోహిత్ శర్మ గురించి ఆయన మాట్లాడుతూ.. “అతను తనను తాను నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. అతను చాలా సంవత్సరాలుగా ఇలా చేస్తున్నాడు. కాబట్టి, మనం ఎవరినీ అనుమానించకూడదు. నేను అతనిని అనుమానించను. అతను మళ్లీ ఫామ్‌లోకి వస్తాడని నేను ఆశిస్తున్నాను. ఒకట్రెండు మ్యాచ్‌ల ప్రదర్శనను ఎవరూ అనుమానించకూడదు” అంటూ చెప్పుకొచ్చాడు.”ఒకటి, రెండు ప్రదర్శనల ఆధారంగా ఎవరి కెప్టెన్సీపై అనుమానాలు వద్దు. టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పుడు కేవలం ఆరు నెలల క్రితం ఈ ప్రశ్న అడగరు. ఇలాంటి మనస్తత్వం వీడాలి. అతని సామర్థ్యం, ప్రతిభ తెలుసు. అతను తిరిగి పుంజుకుంటాడు. అతను బలంగా తిరిగి వస్తాడు” అంటూ చెప్పుకొచ్చాడు.హర్షిత్ రాణాకు చోటు కల్పించడంపై మాట్లాడేందుకు నిరాకరించారు. దీని తర్వాత, ఆస్ట్రేలియాతో అడిలైడ్ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియాలో హర్షిత్ రాణాను చేర్చుకోవడంపై కపిల్ దేవ్‌ను కూడా అడిగారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. ” నేను ఎలా నిర్ణయించగలను? జట్టులో ఎవరెవరు ఉండాలో నిర్ణయించుకోవాల్సిన బాధ్యత అక్కడున్నవారున్నారు” అంటూ చెప్పుకొచ్చాడు.పెర్త్‌లో అరంగేట్రం చేసిన హర్షిత్ మంచి ప్రదర్శన ఇచ్చాడు. అయితే, అడిలైడ్‌లో ఆడిన డే-నైట్ టెస్ట్‌లో అతని బౌలింగ్ చాలా సాధారణమైనది. అతను చాలా పరుగులు కూడా ఇచ్చాడు. ఈ కారణంగానే హర్షిత్‌కు బదులు ఆకాశ్ దీప్ ఆడకుండా భారత్ పెద్ద తప్పు చేసిందని చర్చ జరుగుతోంది.

# ప్లేయింగ్ 11లో రాంగ్ రూల్స్.. కట్‌చేస్తే.. లీగ్‌నే రద్దు చేసిన ఐసీసీ.. షాకైన సచిన్




ప్రపంచ క్రికెట్ అతిపెద్ద సంస్థ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అంటే ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను శాసిస్తున్న ఐసీసీ సోమ వారం నాడు అమెరికాలో నేషనల్ క్రికెట్ లీగ్‌ను నిషేధించింది. గత కొన్నేళ్లుగా, అమెరికా క్రికెట్ క్రికెట్ ప్రపంచంలో తన బలాన్ని ఏర్పరచుకుంది. క్రికెట్‌లో తన మూలాలను క్రమంగా బలోపేతం చేస్తోంది.మెల్లమెల్లగా క్రికెట్ రంగంలో తన పేరును చాటుకునేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా క్రికెట్‌కు అక్కడ లీగ్‌ను ఐసీసీ నిషేధించడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ లీగ్ భవిష్యత్తు ఎడిషన్లను తాము ఆమోదించబోమని తెలియజేస్తూ ఐసిసి యూఎస్ క్రికెట్ బోర్డుకు లేఖ రాసింది.ఈ అమెరికన్ లీగ్‌ని నిషేధించడం వెనుక ప్రధాన సమస్య దాని ప్లేయింగ్-11. ఈ లీగ్‌లో ప్లేయింగ్-11 నిబంధనలను పాటించలేదని ఐసీసీ పేర్కొంది. ఇక్కడ ప్రతి జట్టులో కనీసం ఏడుగురు అమెరికన్ ఆటగాళ్లు ఉండాలి. లీగ్ ప్రారంభానికి ముందే అధికారులకు సమాచారం అందించారు. ఇదొక్కటే కాదు, లీగ్‌లో విదేశీ ఆటగాళ్లకు అవకాశం కల్పించడానికి అమెరికా ఇమ్మిగ్రేషన్ నిబంధనలను ఉల్లంఘించింది.ప్రపంచంలోనే అతిపెద్ద అగ్రరాజ్యం అమెరికా క్రికెట్ జట్టుపై పెద్దగా ప్రభావం లేదు. అయితే, ఇక్కడ క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు గత కొన్నేళ్లుగా చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ %ఖుూఋ% లీగ్‌తో భారతదేశపు గొప్ప బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్‌కు కూడా సంబంధం ఉంది. గాడ్ ఆఫ్ క్రికెట్ ఈ లీగ్ యాజమాన్య సమూహంలో భాగం. ఈ విషయాన్ని సచిన్ స్వయంగా ప్రకటిస్తూ, క్రికెట్ నా జీవితంలో అతిపెద్ద ప్రయాణం అని, అమెరికాలో ఆట కోసం ఇంత ఉత్తేజకరమైన సమయంలో నేషనల్ క్రికెట్ లీగ్‌లో చేరడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చాడు.అమెరికా నేషనల్ క్రికెట్ లీగ్‌లో సచిన్ టెండూల్కర్‌తో పాటు ప్రపంచ క్రికెట్‌లోని ఇతర దిగ్గజాలు కూడా ఉన్నారు. వివియన్ రిచర్డ్స్, వసీం అక్రమ్, సునీల్ గవాస్కర్, జహీర్ అబ్బాస్, దిలీప్ వెంగ్‌సర్కార్, మొయిన్ ఖాన్, వెంకటేష్ ప్రసాద్ వంటి చాలా మంది పెద్ద దిగ్గజాలు అనుబంధం కలిగి ఉన్నారు.

# చీర కట్టులో నా సామిరంగ..!



కన్నడ ముద్దుగుమ్మ ఆషికా రంగనాథ్ క్రేజీ బాయ్ సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. కన్నడ సినిమాల్లో ఎక్కువగా నటించిన ఈ అమ్మడు తమిళ్‌లో మొదటి సారి పట్టతు ఆసరన్‌లో నటించింది. 2022లో వచ్చిన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కన్నడంలో దక్కిన స్టార్‌డం నేపథ్యంలో తమిళ్, తెలుగు సినిమా ఇండస్ట్రీల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో ఈ అమ్మడు ఎంట్రీ ఇచ్చిన సమయంలో మంచి హీరోయిన్‌గా పేరు దక్కించుకుంటుందని, వరుసగా ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ అంతా భావించారు.తెలుగులో ఈఅమ్మడు నటించిన నాగార్జున ‘నా సామిరంగ’ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అయ్యింది. అందుకే ఈ అమ్మడు మళ్లీ టాలీవుడ్‌లో కనిపించడం లేదు. కొన్ని సినిమా ఆఫర్లు వచ్చినా చిన్నా చితకా అనే ఉద్దేశ్యంతో తిరస్కరించిందని సమాచారం అందుతోంది. స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కోసం ఆషికా ఎదురు చూస్తుంది. ప్రస్తుతం ఇతర భాషల్లో రెగ్యులర్‌గా సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది. ఇటీవల ఈ అమ్మడు షేర్ చేసిన సముద్రంపై షికారు ఫోటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.ఇప్పుడు చీర కట్టులో ఈ అమ్మడి యొక్క ఫోటో షూట్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఆషికాకే సాధ్యం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర తీసే విధంగా ఈ అమ్మడి యొక్క చీర కట్టు ఫోటోలు ఉన్నాయి. చీర కట్టులో నడుము నాభి అందం చూపిస్తే ఆ ఫోటోలు వైరల్ అవుతాయి. కానీ ఆషికా నడుము కనిపించకుండానే, నాభి చూపించకుండానే వైరల్ అవుతోంది. కలర్‌ఫుల్ చీర కట్టుతో ఈ అమ్మడు ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. అన్ని వర్గాల వారిని మెప్పించే విధంగా ఈమె అందంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు.తెలుగులో మొదటి సినిమా నిరాశ పరచడంతో కనిపించకుండా పోయిన ఆషికా రంగనాథ్‌ను ప్రేక్షకులు మళ్లీ చూడాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగులో ఈమెకు యంగ్ స్టార్ హీరోల సరసన ఆఫర్లు వస్తే చూడాలని, ఆమె ప్రతిభ, అందం ఆ సినిమాల్లో చూడాలని ఆశ పడుతున్న వారు చాలా మంది ఉన్నారు. ప్రస్తుతానికి కన్నడం, తమిళ్ సినిమాల్లో మాత్రమే నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.

# మోస్ట్ వాంటెడ్ లేడీ యానిమల్..!



రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో హీరోయిన్‌గా రష్మిక మందన్న నటించింది. సినిమాలోని గీతాంజలి పాత్రను పోషించిన రష్మిక మందన్నకి మంచి స్క్రీన్ స్పేస్ లభించడంతో పాటు, నటనకు మంచి ఆస్కారం దక్కింది. రష్మిక తన సత్తా చాటింది. అయినా యానిమల్ సినిమాలో కొద్ది సమయం మాత్రమే కనిపించే త్రిప్తి డిమ్రీ మెయిన్ హైలైట్‌గా, లేడీ లీడ్‌గా నిలిచారు. ఆ సినిమాలో త్రిప్తి, డిమ్రిల రొమాంటిక్ సీన్స్ వల్ల సినిమా హైలైట్‌గా నిలిచింది. అందుకే జనాలు, ప్రేక్షకులు, సినిమా వారు అంతా త్రిప్తి గురించి మాట్లాడుతూ ఉన్నారు.త్రిప్తి డిమ్రి యొక్క అందాల ఆరబోత కంటిన్యూ అవుతోంది. యానిమల్ హిట్ తర్వాత ఒక్కసారిగా త్రిప్తి యొక్క కెరీర్ గ్రాఫ్ మారిపోయింది. తన యొక్క అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా వైరల్ కావడం మొదలుకుని ప్రతి విషయంలోనూ ఆమె గురించి జనాలు మాట్లాడుకోవడంతో ఎక్కువ సినిమా ఆఫర్లు దక్కించుకుంటూ ఉంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా ఈ అమ్మడు నిలిచింది అనడంలో సందేహం లేదు. 2024లో మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు 2025లో అంతకు మించి సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఈ ఏడాది ఈమె నటించిన భూల్ భులయ్యా, విక్కీ విద్యా కా వో వాలా వీడియో , బాడ్ న్యూజ్ సినిమాలు మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. అందుకే ఈమెకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. ఇటీవల ఈమె ఫహద్ ఫాజిల్‌తో ఒక సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గత రెండేళ్లలలో ఈమె గ్రాఫ్ అనూహ్యంగా పెరిగి పోయింది. ఒకప్పుడు ఆఫర్ల కోసం ఎదురు చూసిన తృప్తి ఇప్పుడు మరో రేంజ్‌లో దూసుకు పోతుంది. బాలీవుడ్‌తో పాటు సౌత్‌లోనూ ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.త్రిప్తి డిమ్రీ సోషల్ మీడియాలోనూ భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. చాలా తక్కువ సమయంలోనే ఈ అమ్మడి ఇన్‌స్టా ఫాలోవర్స్ సంఖ్య 5 మిలియన్‌లు పెరగడం జరిగింది. ఏడాది కాలంలో ఈ స్థాయిలో ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను దక్కించుకోవడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. ముందు ముందు బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ఈ అమ్మడు కనిపించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది రణబీర్ కపూర్, సందీప్ వంగల యానిమల్ పార్క్‌లో ఈమె పాత్ర ఎలా ఉంటుంది అని అంతా ఆసక్తిగా చూస్తూ ఉన్నారు. మొదటి పార్ట్‌లో చనిపోయినా యానిమల్ పార్క్‌లో ఆమె పాత్ర ఉంటే బాగుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బుట్టబొమ్మ డబుల్ గేమ్ ఇంట్రెస్టింగ్!

టాలీవుడ్ అవకాశాల్ని కాదని బాలీవుడ్ కి వెళ్లింది పూజాహెగ్డే. కానీ అక్కడ కెరీర్ ఆశించి విధంగా సాగకపోవడంతో వెంటనే మళ్లీ సౌత్ ఇండస్ట్రీ కి కంబ్యాక్ అయింది. ఈ ప్రోసస్ లో మళ్లీ సౌత్ నుంచి అవకాశం రావడం అన్నది అంత చిన్న విషయం కాదు. కానీ పూజా మాత్రం వాటని తెలివిగా ఒడిసి పట్టుకుంటుంది. తమిళ్ తో పాటు తెలుగు సినిమాలు కొన్నింటిని చేస్తోన్న సంగతి తెలిసిందే. విజయ్, సూర్య, నాగచైతన్య లాంటి స్టార్ హీరోల చిత్రాల్లోనే నటిస్తుంది.ఇలాంటి సమయంలో ఏ నటి అయినా సౌత్ ఇండస్ట్రీపైనే మరింత శ్రద్ధ పెట్టి పనిచేస్తుంది. కొత్త అవకాశాలు ఎలా అందుకోవడంలో కొత్త స్ట్రాటజీతో ముందుకెళ్తారు. కానీ బుట్టబొమ్మ మత్రం డబుల్ గేమ్ ఆడుతుంది. ఈడ ఉంటా? ఆడా ఉంటానంటూ ఏకంగా మూడు పరిశ్రమల్లో అవకాశాలు అందుకుంటుంది. తాజాగా మళ్లీ బాలీవుడ్ చిత్రాలకు సైన్ చేస్తుంది. ప్రస్తుతం ‘దేవా’ అనే చిత్రం చేస్తుంది. ఈ నేపథ్యంలో మరో కొత్త ప్రాజెక్ట్ లో వరుణ్ ధావన్ కి జోడీగా నటించడానికి ఒప్పదం చేసుకుంది.ఇదొక రొమాంటిక్ కామెడీ చిత్రం. డేవిడ్ ధావన్ దీన్ని తెరకెక్కిస్తున్నాడు. మృణాల్ ఠాకూర్ కీలక పాత్ర పోషిస్తుంది. ‘హై జవానీతో ఇష్క్ హైనా హై’ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. త్వరలోనే సినిమా షూటింగ్ ప్రారంభించడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అంతేనే బాలీవుడ్ లో మరో యువ హీరో సినిమాకి బుట్టబొమ్మ ఒప్పందం చేసుకుం దని వార్తలొస్తున్నాయి. అంటే? అమ్మడు ఏ ఇండస్ట్రీని విడిచి పెట్టలేదు అన్న విషయం తేటతెల్లమవుతుంది.ఇంతకాలం బాలీవుడ్ లో అవకాశాలు రాక మళ్లీ కోలీవుడ్, టాలీవుడ్ చిత్రాలపై దృష్టి పెడుతుందనుకున్నారంతా. కంటున్యూగా ఇక్కడే సినిమాలు చేస్తుందని...బాలీవుడ్ కి వెళ్లే అవకాశమే లేదని అనుకున్నారంతా. కానీ ముంబై బ్యూటీ ప్లానింగ్ మాత్రం యూనిక్ అని ప్రూవ్ చేసింది. ఆలస్యమైనా ఎక్కడికక్కడ కొత్త అవకాశాలు సృష్టించు కుంటూ ముందుకు వెళ్తుంది.



# సాయి పల్లవి తర్వాత రష్మిక.. కోలీవుడ్ హీరో ప్లాన్ అదుర్స్..!



కోలీవుడ్ లో వీడియో జాకీ నుంచి సిల్వర్ స్క్రీన్ హీరోగా మారాడు టాలెంటెడ్ యాక్టర్ శివ కార్తికేయన్. అతని సినిమా వస్తుంది అంటే సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది అనిపించేలా ఆకట్టుకుంటున్నాడు. వరుస సక్సెస్ లతో శివ కార్తికేయన్ తన సత్తా చాటుతున్నాడు. లీసెంట్ గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు శివ కార్తికేయన్. ఈ సినిమాలో సాయి పల్లవి ఫిమేల్ లీడ్ గా నటించింది. మొదటిసారే అయినా శివ కార్తికేయన్ సాయి పల్లవి జోడీ అలరించింది. అమరన్ సక్సెస్ లో సాయి పల్లవి కంట్రిబ్యూషన్ కూడా ఉందని చెప్పొచ్చు.ఇదిలా ఉంటే శివ కార్తికేయన్ తన నెక్ట్స్ సినిమా శిబి చక్రవర్తి డైరెక్షన్ లో చేస్తున్నాడు. ఆల్రెడీ ఈ ఇద్దరు కలిసి డాన్ సినిమా చేశారు. అసలైతే శిబి చక్రవర్తి ఈమధ్య తెలుగు హీరో న్యాచురల్ స్టార్ నానితో ఒక సినిమా చేయాలని అనుకున్నారు. కానీ ఈ కాంబో చర్చల దశలోనే ఆగిపోయింది. మరి ఆ కథతోనే శివ కార్తికేయన్ తో చేస్తున్నారా అన్నది తెలియాల్సి ఉంది. ఆల్రెడీ హిట్ కాంబో కాబట్టి ఈ సినిమాపై క్రేజ్ ఏర్పడింది.శివ కార్తికేయన్ సరసన ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. పాన్ ఇండియా లెవెల్ లో రష్మిక ఫాం ఏంటన్నది తెలిసిందే. ఆమె చేసిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. హీరోగా శివ కార్తికేయన్, హీరోయిన్ గా రష్మిక ఇద్దరు కూడా వరుస హిట్లతో సూపర్ ఫాం లో ఉన్నారు. ఈ ఇద్దరు కలిసి చేసే సినిమా తప్పకుండా సూపర్ సక్సెస్ అవుతుందని చెప్పొచ్చు. శివ కార్తికేయన్ అమరన్ లో సాయి పల్లవి కథానాయికగా చేసింది. ఆమె లక్ సినిమాకు తోడై సూపర్ హిట్ అయ్యింది.ఇప్పుడు నెక్ట్స్ రష్మికతో జత కడుతున్నాడు. నేషనల్ వైడ్ గా రష్మిక రచ్చ కనబడుతూనే ఉంది. సో శివ కార్తికేయన్ కథ కథనాలు మాత్రమే కాదు పర్ఫెక్ట్ కాంబినేషన్ గా హిట్ కొట్టే జోడీలనే సెట్ చేసుకుంటున్నాడు. తప్పకుండా ఈ కలయికలో ఒక సూపర్ హిట్ వస్తుందని అంచనా వేయొచ్చు. రష్మిక మందన్న ప్రస్తుతం కుబేర, ది గర్ల్ ఫ్రెండ్, సికిందర్ సినిమాల్లో నటిస్తుంది. వీటితో పాటు లేటెస్ట్ గా శివ కార్తికేయన్ సినిమా ఓకే చేసినట్టు తెలుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM